# వాస్తవం

డెయిలీ.కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

శనివారం
21.03.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి


గత కేసీఆర్ ప్రభుత్వం కన్నా మెరుగైనవిధంగా జర్నలిస్టుల సంక్షేమాన్ని ఈ ప్రభుత్వం పట్టించుకుంటుందని ఆశించిన జర్నలిస్టుల ఆశలు నీరుగారి పోయాయి. జర్నలిస్టులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా బడ్జెట్‌లో ప్రస్తావించలేదు.



# జర్నలిస్టులపై ఇంత నిర్లక్ష్యమా?

## ప్రజా ప్రభుత్వంలో మొండిచేయి

- బడ్జెట్‌లో ప్రస్తావన ఏది?
- ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డుల మాట ఉత్తదేనా?
- జర్నలిస్టుల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు మానసాని కృష్ణారెడ్డి

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సమాజంలో కీలకమైన జర్నలిస్టులకు ప్రభుత్వం బడ్జెట్‌లో మొండిచేయి చూపింది. ఇండ్ల స్థలాల విషయంలో త్వరలోనే తీపి కబురు చెబుతామని, ఉద్యోగులతో సమానంగా హెల్త్‌కార్డులు ఇస్తామని పదేపదే చెప్పిన సర్కారు బడ్జెట్‌లో మాత్రం వాటి ఊసే ఎత్తలేదు.



వాస్తవం ::హైదరాబాద్

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సమాజంలో కీలకమైన జర్నలిస్టులకు ప్రభుత్వం బడ్జెట్‌లో మొండిచేయి చూపింది. ఇండ్ల స్థలాల విషయంలో త్వరలోనే తీపి కబురు చెబుతామని, ఉద్యోగులతో సమానంగా హెల్త్‌కార్డులు ఇస్తామని పదేపదే చెప్పిన సర్కారు బడ్జెట్‌లో మాత్రం వాటి ఊసే ఎత్తలేదు. కనీసం జర్నలిస్టుల ప్రస్తావన కూడా బడ్జెట్‌లో ఎక్కడా లేకపోవడం పట్ల పాత్రికేయ సంఘాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. గతంలో కేసీఆర్ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి ఏటా బడ్జెట్‌లో రూ.100 కోట్ల చొప్పున కేటాయించిన విషయం తెలిసిందే.చనిపోయిన పాత్రికేయుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడంవంటి చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో ప్రస్తుత ప్రభుత్వంపైనా జర్నలిస్టులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.గత కేసీఆర్ ప్రభుత్వం కన్నా మెరుగైనవిధంగా జర్నలిస్టుల సంక్షేమాన్ని ఈ ప్రభుత్వం పట్టించుకుంటుందని ఆశించిన జర్నలిస్టుల ఆశలు నీరుగారి పోయాయి.జర్నలిస్టులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా బడ్జెట్‌లో ప్రస్తావించలేదు.

### జర్నలిస్టులను విస్మరించడం తగదు : జర్నలిస్టుల సంక్షేమ సంఘం

బడ్జెట్‌లో జర్నలిస్టులకు సంబంధించి ఎలాంటి ప్రస్తావన లేదని జర్నలిస్టుల సంక్షేమ సంఘం మండిపడింది.జర్నలిజం అనేది ఒకటి ఉందనే విషయాన్నే ప్రభుత్వం మరచిపోవడం దారుణమని జర్నలిస్టుల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు మానసాని కృష్ణా రెడ్డి మండిపడ్డారు. మీడియా అకాడమీ గురించి కూడా బడ్జెట్లో ప్రస్తావించలేదని, నిధులను కేటాయించకుండా సంక్షేమ కార్యక్రమాలను ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ప్రస్తావన కూడా ఎక్కడా లేదని ఆవేదన వ్యక్తంచేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు ఏర్పాటైనప్పటి నుంచి జర్నలిస్టులకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని, ఇంత నిర్లక్ష్యంగా ఉన్న ప్రభుత్వం మరొకటి లేదని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా జర్నలిస్టులకు కూడా డిజిటల్ హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరినా సరార్ స్పందించలేదన్నారు. బడ్జెట్‌పై వేలాది మంది జర్నలిస్టులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని వెల్లడించారు.

ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లుతున్న మీడియా పట్ల రేవంత్ సర్కార్ నిర్లక్ష్యం ప్రదర్శించడం తగదని ఇప్పటికైనా ప్రభుత్వం బడ్జెట్‌లో జర్నలిస్టులకు న్యాయం చేయాలని కోరారు. వెంటనే జర్నలిస్టులకు 30 లక్షల బీమా సౌకర్యంతోపాటు అక్రిడేషన్‌తో సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం కోసం రూ.500 కోట్ల నిధిని ప్రకటించాలని మానసాని కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.పేరుకే జర్నలిస్టుల మీద ప్రేమను ఒలకబోస్తూ జర్నలిజం అంటే కేవలం కొన్ని భజన మీడియాలే అనుకుంటూ యావత్ పాత్రికేయాన్ని నిర్లక్ష్యం చేయడం తగదన్నారు.ఈ విషయంలో వెంటనే జర్నలిస్టులు, సంఘాలంతా ఖండించి జర్నలిస్టుల పక్షాన పోరాటం చేసి హక్కులను సాధించుకోవాలన్నారు.జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు,సంక్షేమ పథకాల అమలు విషయంలో ప్రభుత్వం దగ్గర స్పష్టమైన విధానమే లేదని, కేవలం మభ్యపెడుతూ కాలం గడుపుతూ వస్తోందని ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు.బడ్జెట్‌లో జర్నలిస్టుల నిర్లక్ష్యంపై ప్రభుత్వ వైఖరిని గట్టిగా ఎండగడతామన్నారు.

## భార్య పని మనిషి కాదు

- భార్యాభర్తల సంబంధాల్లో సమానత్వం అత్యంత ముఖ్యం
- వంట, క్లీనింగ్ పనుల్లో భర్తలు కూడా పాలుపంచుకోవాల్సిందే
- పెళ్లి చేసుకున్నది జీవిత భాగస్వామి కోసం కానీ సేవలు చేయించుకోవడానికి కాదు
- ఇంటి పనులు కేవలం మహిళల బాధ్యత అనే పాత భావజాలాన్ని భర్తలు మార్చుకోవాలి
- సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

**ఢిల్లీ:** భార్యాభర్తల సంబంధాల్లో సమానత్వం అత్యంత ముఖ్యమని సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. భార్యను పనిమనిషిలా చూడకూడదని, ఇంటి పనుల్లో భర్తలు కూడా బాధ్యత పంచుకోవాలని స్పష్టం చేసింది. వైవాహిక వివాదానికి సంబంధించిన ఒక కేసు విచారణ సందర్భంగా జస్టిస్ బి.వి. నాగరత్న నేతృత్వంలోని ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. పెళ్లి చేసుకున్నది జీవిత భాగస్వామి కోసం కానీ సేవలు చేయించుకోవడానికి కాదని కోర్టు గట్టిగా చెప్పింది. ఇంటి పనులు కేవలం మహిళల బాధ్యత అనే పాత భావజాలాన్ని భర్తలు మార్చుకోవాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా పురుషులు తమ ఆలోచనలను మార్చుకోవాల్సిన అవసరం ఉందని ధర్మాసనం సూచించింది. వంట, శుభ్రపరిచే పనులు వంటి గృహ కార్యకలాపాల్లో భర్తలు కూడా సమానంగా చేయాల్సిందేనని పేర్కొంది. ఇంటి పనుల్లో సమాన భాగస్వామ్యం ఉన్నప్పుడే భార్యాభర్తల మధ్య బంధం బలపడుతుందని కోర్టు అభిప్రాయపడింది.



## పది పరీక్షలు లేనట్లే?

- ప్రస్తుతం దేశమంతా +2 విధానం అమల్లో ఉంది
- పది పరీక్షలపై రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం

పదో తరగతి పరీక్షలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. 'ఇకపై పదో తరగతి పరీక్షలు లేనట్లే'నని చెప్పారు. ప్రస్తుతం.. దేశమంతా ం2 విధానం అమల్లో ఉందని ప్రస్తావించారు.

- ఈ-కార్ రేస్, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో చట్టప్రకారమే ముందుకెళ్తాం
- తొందరపడితే టెక్నికల్ రీజన్స్‌తో కోర్టు తిరస్కరించే ప్రమాదం
- కేసీఆర్ బయటకు రాకుండా గృహ నిర్బంధం చేశారు
- తెలంగాణ జాతిపిత ఎవరో ప్రజలు డిసైడ్ చేయాలి
- కేసీఆర్ హయాంలో అప్పులు, తప్పులు కప్పిపుచ్చి పాలన
- తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు రూ.3.47లక్షల కోట్ల అప్పులు చేశాం
- కేసీఆర్ చేసిన అప్పులను తీర్చేందుకే అప్పులు చేయాల్సి వచ్చింది
- మంత్రి అజారుద్దీన్, కోదండరాం ఎమ్మెల్సీ కోసం సుప్రీంకోర్టు సూచన మేరకు తెలంగాణ గవర్నర్‌ను సంప్రదిస్తాం
- ఎంపీటీసీ, జడ్పీటీసీలను తొలగించాలంటే రాజ్యాంగ సవరణ చేయాలి
- ఇప్పుడున్న జిల్లాలు మండలాల్లో ప్రస్తుతం ఎలాంటి మార్పులూ ఉండవు
- విద్యాశాఖ కమిషన్ రిపోర్టును కేకే కమిటీకి రిఫర్ చేశాం
- జీవన్ రెడ్డి అంశాన్ని టీపీసీసీ చీఫ్ చూసుకుంటారు

15లో..

కేసీఆర్ బయటకు రాకుండా గృహ నిర్బంధం చేశారని ఆరోపించారు. తెలంగాణ జాతిపిత ఎవరో ప్రజలు డిసైడ్ చేయాలన్నారు .కేసీఆర్ హయాంలో అప్పులు, తప్పులు కప్పిపుచ్చి పాలన చేశారని ఎద్దేవా చేశారు. ఆ తప్పులు తాము చేయలేమన్నారు. తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు రూ.3.47లక్షల కోట్ల అప్పులు చేశామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో చేసిన అప్పుల ను తీర్చేందుకే తామీ అప్పులు చేయాల్సి వచ్చిందని ప్రస్తావించారు.



## అందరికీ బీమా..ఆహార ధీమా!

- రేషన్ కార్డుదారులకు ఇందిరమ్మ జీవిత బీమా పథకం
- రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షల బీమా
- కుటుంబ పెద్ద ఏ కారణంతో మరణించినా పరిహారం



ఇంటి పెద్ద దుర్మరణం పాలైతే.. ఆ కుటుంబం చిన్నభిన్నమవుతుంది! ఆర్థిక భరోసా లేని పేద, మధ్య తరగతి కుటుంబాలైతే రోడ్డునపడతాయి! తెలంగాణలో ఏ ఒక్కరికీ ఇటువంటి దుస్థితి ఎదురు కాకూడదనే సంకల్పంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వినూత్న పథకానికి శ్రీకారం చుట్టింది! దేశంలో ఇప్పటి వరకూ ఎక్కడా లేని విధంగా 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం' ప్రకటించింది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవమైన జూన్ రెండో తేదీ నుంచి దీనిని అమలు చేయనుంది. రాష్ట్రంలో రేషన్ కార్డులు కలిగిన 1.15 కోట్ల కుటుంబాలకూ ఈ పథకం వర్తించనుంది.

## ప్రజా క్షేమం.. సామాజిక న్యాయం

లోపలి పేజీల్లో..

**బడ్జెట్ 3.24 లక్షల కోట్లు**

### రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించడమే లక్ష్యం



తెలంగాణ రాష్ట్ర ఆర్థిక ముఖ చిత్రాన్ని ఆవిష్కరిస్తూ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క 2026-27 ఆర్థిక సంవత్స రానికిగాను రూ. 3,24, 234 కోట్ల భారీ బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. గత ప్రభుత్వాల ఆర్థిక విధ్వంసాన్ని సరిదిద్దుతూ, ఆర్థిక క్రమశిక్షణతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిం చడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. తాము గత పాలకుల వలె కాకుండా, ప్రజల సేవకుల లాగా పని చేస్తున్నామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ పాలన సాగిస్తున్నట్లు తెలి పారు.

# మనుషుల తప్పిదాలు ..

# పశువులకు మరణాలు

### మనుషులు చేసిన పొరపాట్ల వల్ల పశువులు బలైపోతున్న వైనం

(మోకనపల్లి బద్రి)

**వాస్తవం : మందమర్రి**

మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలోని మామిడి గట్టు గ్రామంలో గురువారం రోజున సదరు గ్రామా నివాసి గుడి కందుల భూమయ్యకు చెందిన ఆవు పొలానికి మేతకు వెళ్లి పొలాల మధ్యలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్సురానికి చుట్టూ.. సరైన కంచె నిర్మాణం లేనందున అదేవిధంగా ట్రాన్స్ఫారానికి ఆనుకుని ఏపుగా పెరిగిన గడ్డి మొక్కలను తినడానికి ప్రయత్నం చేయగా.. ప్రమాదవశాత్తు కరెంటు తీగలకు తగిలి షాక్కు గురై మరణించినట్లు ఆ గ్రామ సర్పంచ్, విద్యుత్ అధికారులు తెలియజేశారు. అంతకు ముందు రోజు మండలంలోని సారంగపెల్లి గ్రామానికి చెందిన బుర్ర శ్రావణ్ కు చెందిన సూడి గేదే అదే గ్రామానికి చెందిన వ్యవసాయ భూముల్లో.. తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫుర్ అదే విధంగా చుట్టూ.. సరైన కంచె ఏర్పాటు చేయని , ఏపుగా పెరిగిన గడ్డి మొక్కలు తీగలకు చుట్టుకుని ఉండగా.. ఆ గడ్డిని తినడానికి వెళ్లి విద్యుత్ షాక్కు గురై లక్ష రూపాయలు విలువ చేసే గేదె కళ్ళముందే మరణించిందని ,ఆ గ్రామ సర్పంచ్, విద్యుత్ అధికారులు తెలియజేశారు. ఇలా మండలంలోని పల్లెల్లో వ్యవసాయదారునికి రైతుకు , కష్టంలో– సుఖంలో. .చేదోడు –వాదోడుగా, స్నేహితుడిగా ,వ్యవసాయంలో భాగస్వామిగా ఉంటూ.. రైతుకు అన్ని విధాల సహకరించే పశువులు రోజుకో చోట, ఒకే రకమైన కారణంతో విద్యుత్ షాక్కు గురై కడ తేరుతుంటే.. దీనికి కారణాలు ఏమిటి అనేది తెలుసుకోలేకపోతున్నారు విద్యుత్ అధికారులు, మందమర్రి మండలంలో ఇంకెన్ని అదమరిచిన నిర్మాణాలు ఉన్నాయి ఇంకెన్ని పశువులు మరణిస్తే ఈ అధికారుల్లో చలనం వస్తుందంటున్నారు పల్లె ప్రజలు. అదేవిధంగా పొలంలో విద్యుత్తు ట్రాన్స్ఫారం నిర్మించిన రైతులు.

**పశువుల మరణాలకు కారణాలు :**

1. తక్కువ ఎత్తులో ట్రాన్స్ఫారం గద్దెలు నిర్మించడం
2. ట్రాన్స్ఫార్ల చుట్టూ.. కంచె నిర్మాణాలు సరిగ్గా వేయకపోవడం
3. కంచె చుట్టూ ఏపుగా పెరిగిన గడ్డి మొక్కలను తీయకపోవడం.
4. ఎప్పటికప్పుడు రైతులు, విద్యుత్తు అధికార సిబ్బంది పర్యవేక్షణ చేయకపోవడం

పై కారణాల చేత వ్యవసాయానికి వెన్నముకుగా ఉన్న పశువులు నేడు ప్రాణాలు కోల్పోతున్నాయి. ఇప్పటికైనా.. వ్యవసాయదారులు అదేవి ధంగా.. పశుకాపరులు, విద్యుత్ అధికారులు శ్రద్ధ వహించి, ట్రా న్స్ఫారం గద్దెలను ఎత్తుగా నిర్మించి దానిపైన ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయాలి, అంతేకాకుండా ట్రాన్స్ఫుర్ చుట్టూ పగడ్బందీ తీగలతో నూతన కంచె నిర్మాణాలు వెంటనే ఏర్పా టు జూచేయాలి , వీటితోపాటు ఆ కంచె చుట్టూ.. ఏపుగా పెరుగుతున్న గడ్డి మొక్కలు కరెంటు వైర్లకు చుట్టుకుంటున్నాయి ,దాన్ని పసిగట్టి ఎప్పటికప్పుడు ఆ పిచ్చి మొక్కల్ని తీసి వేయాలి. ఇలాంటి కార్యక్రమాలు వెనువెంటనే చేసినట్లయితే .. విద్యుత్తు ప్రమాదానికి గురవుతున్న పశువులను అదేవిధంగా మనుషులను కాపాడాలి, దీనితోపాటు ప్రస్తుతం పశువులు మరణించి పుట్టెడు దుఃఖంలో ఉన్న పశువుల యజమానులకు ప్రభుత్వం నుండి ఆర్థిక స్వావలంబన కల్పించాలని పల్లె ప్రజలు అభిప్రాయపడుతున్నారు.



# గంగారం గ్రామంలో ముస్లింలకు ఈద్-కా-తోఫా కిట్ల పంపిణీ

**వాస్తవం:కాటారం**

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ముస్లింలకు రంజాన్ పండుగ సందర్భంగా అందిస్తున్న ఈద్–కా–తోఫా పంపిణీ కార్యక్రమం కాటారం మండలం గంగారం గ్రామంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గంగారం సర్పంచ్ బండం శోభారాణి–రాంరెడ్డి పాల్గొని ముస్లిం సోదరులకు తోఫా కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శోభారాణి మాట్లాడుతూ..పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు ఎంతో భక్తిశ్రద్ధలతో, నియమ నిష్టలతో ఉపవాస దీక్షలు పాటిస్తూ ప్రార్థనలు నిర్వహిస్తారని తెలిపారు. గ్రామంలోని ముస్లిం సోదరులకు ఏ సమస్య వచ్చినా తాము ఎల్లప్పుడూ అండగా నిలబడి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు షేక్ సరోద్దీన్, షేక్



సర్దార్, షేక్ ఖాజా, షేక్ సలీం, షేక్ మహబూబ్, షేక్ అంజాద్, షేక్ జావీద్ ,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ రహీం పాల్గొన్నారు.

# బాలాజీ స్కూల్ లో ముందస్తు రంజాన్ వేడుకలు

**వాస్తవం : భూపాలపల్లి**

భూపాలపల్లి పట్టణంలో బాలాజీ స్కూల్ లో ముందస్తు రంజాన్ పండగని పాఠశాలలోని ముస్లిం పిల్లలతో ఘనంగా జరుపుకున్నారు. రంజాన్ మాసం ముస్లిం వాళ్లకి అతి పవిత్రమైన మాసం కాబట్టి ముస్లిం వాళ్ళు నెల రోజులు రోజా పేరుతో ఉపవాసం తో పాటు మసీదులలో ప్రార్ధనలు చేసుకొనే పవిత్రమైన పండగ అని తెలియచేసారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాల పట్ల అవగాహనా కలిగి ఉండాలని మరియు భిన్న మతాలకి నెలవైనా మన దేశం అన్నీ పండలకి ప్రాముఖ్యత ని ఇస్తుందని అలాగే పాఠశాల స్థాయి నుండే అన్నీ మతాలకి పండలకి విలువనివ్వాలని వేడుకలో పాల్గొన్న పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడారు. అలాగే పాఠశాల ఏ ఓ రాజేందర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యా



ర్థులు తీకొొచ్చిన ఖీర్ పాయసాన్ని స్వీకరించి రంజాన్ పండగ శుభాకాంక్షలు పలికారు.

# జాతీయ హ్యాండ్బాల్ పోటీలకు రిఫరీగా మూల వెంకటేష్ ఎంపిక

**వాస్తవం: కాటారం**



కాటారం ట్రైబల్ వెల్ఫేర్ హ్యాండ్బాల్ అకాడమీకి చెందిన కోచ్ మూల వెంకటేష్ జాతీయ స్థాయి హ్యాండ్బాల్ పోటీలకు రిఫరీగా ఎంపిక కావడం ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది. హర్యానా రాష్ట్రంలోని కురుక్షేత్రలో ఈనెల 23 నుండి 27 వ రకు నిర్వహించనున్న 54వ సీనియర్ మెన్ జాతీయ హ్యాం డ్బాల్ పోటీలకు ఆయ నను తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపిక చేశారు. ఈ విషయా న్ని తెలంగాణ హ్యాండ్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్, కరీంనగర్ జిల్లా హ్యాండ్బాల్ అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శి బసరవేణి లక్ష్మణ్ వెల్లడించారు. క్రీడారంగంలో మూల వెంకటేష్ చేస్తున్న సేవలు ప్రశంసనీ యమని వారు పేర్కొన్నారు. ఈ ఎంపికపై కళాశాల ప్రిన్సిపాల్ ఆసనాడ మాధవి, వైస్ ప్రిన్సిపాళ్లు, క్రీడా ఉపాధ్యాయులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాం క్షించారు.

జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావదిగా
జర్నలిస్ట్స్ హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

# ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ

**- కౌన్సిలర్ గుగ్లోత్ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహణ**

**వాస్తవం, గజ్వేల్ ఆర్ సి :**
పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పేద ముస్లిం కుటుంబాలు కూడా ఆనందంగా పండుగను జరుపు కోవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ తోఫాలను పంపిణీ చేస్తున్నట్లు 8 వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ గుగ్లోత్ రమేష్ తెలిపారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు పల్లెపహాడ్‌లో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఆదేశాలతో కౌన్సిలర్ గుగ్లోత్ రమేష్ వార్డులోని ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రంజాన్ మాసం ముస్లింలకు అత్యంత పవిత్రమైనదని, ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, దానం ద్వారా సామాజిక సమానత్వాన్ని, పరస్పర సహాయ సహకారాల భావనను పెంపొందించే పండుగగా నిలుస్తుందని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలు కూడా రంజాన్‌ను ఆనందంగా జరుపుకునేలా ప్రభుత్వం తోఫాలు అందజేస్తోందని తెలిపారు. విద్య, ఉపాధి, ఆర్థిక సహాయం వంటి రంగాల్లో పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తోందని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తూ పలు కార్యక్రమాలు చేపడుతోందని, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొక్కొండ శ్రీనివాస్ చారి, సిరిమిల్ల అశోక్, పోతుల కిషన్, కిష్టయ్య, స్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.



# కుక్కడంలో రంజాన్ తోఫా కిట్ల పంపిణీ



**వాస్తవం: మాడుగులపల్లి :** మండల పరిధిలోని కుక్కడం గ్రామంలో శుక్రవారం ఆర్ ఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో రంజాన్ పండుగ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టినటువంటి ఈద్ ముబారక్ రంజాన్ తోఫా ను ముస్లిం మైనార్టీ సోదరులకు సోదరీమణులకు స్థానిక సర్పంచ్ ఊర ప్రసన్న రాబర్ట్ మరియు ఉపసర్పంచ్ ఎస్.కె మస్తాన్‌లు పంపిణీ చేశారు అనంతరం సర్పంచ్ ఊర ప్రసన్న రాబర్ట్ మాట్లాడుతూ ఈ పవిత్ర సమయంలో మనందరం కలిసికట్టుగా ఉండి సోదర భావాన్ని పెంపొందించుకోవాలని రంజాన్ మాసం మనందరినీ ఒకటిగా కలిపే పవిత్ర సమయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అంతర్గాం తహశీల్దార్ కార్యాలయంలో

# ముస్లింలకు తోఫా కిట్ల పంపిణీ

**వాస్తవం : రామగుండం రూరల్**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం అంతర్గాం తహసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ముస్లింలకు రంజాన్ పండుగ సందర్భంగా అందిస్తున్న ఈద్- కా- తోపా కిట్లను అంతర్గాం మండలం ముస్లిం సోదరులకు తోఫా కిట్లను అంతర్గాం తహశీల్దార్ తూమూ రవీందర్ పటేల్ అందజేశారు. ఈ సందర్భంగా అంతర్గాం తహశీల్దార్ తూము రవీందర్ పటేల్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు ఎంతో భక్తిశ్రద్ధలతో, నియమ నిష్టలతో ఉపవాస దీక్షలు పాటిస్తూ




ప్రార్థనలు నిర్వహిస్తారని తెలిపారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతర్గాం జామ మజీద్ అధ్యక్షులు తాజుద్దీన్, గోలివాడ మజీద్ ఏ రెహనా అధ్యక్షులు షరీఫ్ ఉద్దీన్, పొట్యాల యాకూబ్ అల్లి మసీదు అధ్యక్షులు షేక్ గౌస్ పాషా, కుందనపల్లి మజీద్ కమిటీ సభ్యులు సంసోద్దీన్, జలీల్, రెవెన్యూ గ్రామ జిపిఓ లు పోచయ్య, మర్రి శంకర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఈటల రాజేందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు

**కిరణ్ కుమార్ యాదవ్**

**వాస్తవం : మనోహరాబాద్:**



తెలంగాణ రాష్ట్ర బిజెపి బలోపేతానికి,ప్రజా సమస్యల పరి ష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ముదిరాజ్ జన్మదినాన్ని పురస్కరించుకొని,మెదక్ జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్ యాదవ్ శుక్రవారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా ఈటెలను కలిసి శాలువాతో సత్కరిస్తూ పుష్పగుచ్ఛం అందజే సి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈటెల రాజేందర్ బిజెపికి మాత్రమే కాకుం డా,తెలంగాణ ప్రజలకు కూడా అండగా నిలబడే నేత.ఆయన నాయక త్వంలో బిజెపి మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నా రు.గడిచిన కాలంలో ఆయన ఎలాంటి ఒత్తిడికి లొంగక ప్రజల కోసం పోరాడారు.అదే నిజమైన నాయకుడి లక్షణం,భవిష్యత్తులో ఆయన మార్గదర్శకత్వంలో బిజెపి మరింత బలపడాలని ఆశిస్తున్నాను అని కిరణ్ కుమార్ యాదవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో కిరణ్ కుమార్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్‌పై ప్రశంసల జల్లులు

## నిండు ప్రాణాన్ని కాపాడిన అధికారిని

**వాస్తవం : కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

నిజాంసాగర్ మండలంలోని బూర్గుల్ గ్రామంలో ఓ చిన్నారి నిండు ప్రాణాన్ని కాపాడంతో సబ్ కలెక్టర్ పై పలువురు ప్రశంసల జల్లులు కురిపిస్తున్నారు. బుర్గుల్ గ్రామంలో చిన్నారి శ్రావణి వాటర్ ట్యాంక్ పై ఎక్కడంతో విషయం తెలుసుకున్న సబ్ కలెక్టర్ కిరణ్మయి ఏకంగా వాటర్ ట్యాంక్ ఎక్కి చిన్నారితో మాట్లాడి ధైర్యం తెలిపారు. సబ్ కలెక్టర్ అధికారిని ఎంతో ధైర్యంతో వాటర్ ట్యాంకు సైతం ఎక్కి శ్రావణి కి సముదాయించి అఱఅనబ ప్రాణాన్ని కాపాడడం పట్ల స్థానికులతో పాటు విషయం తెలిసిన ప్రతి ఒక్కరు సబ్ కలెక్టర్పై ప్రశంసల జల్లులు కురిపిస్తున్నారు. సబ్ కలెక్టర్ స్థాయి హోదాలో ఉన్న ఇలాంటి అధికారిని బాన్సువాడ డివిజన్లో పనిచేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చిన్నారి సమస్యను తెలుసుకొని వాటర్ ట్యాంక్ నుంచి కిందకు దింపి ఆమెకు అన్ని విధాల సముదాయించి సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక చర్య తీసుకోవడంతో ఒక నిండు ప్రాణం నిలిచిందని సమయానికి ఒక దేవత అధికారిని వచ్చిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.





## శ్రీరామనవమి కళ్యాణోత్సవం

# ఏర్పాట్లపై ఈవో సమీక్ష



**వాస్తవం: వేములవాడ ఆర్ సి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో 27-03-2026 శుక్రవారం జరగబోయే శ్రీరామనవమి కళ్యాణోత్సవం ఏర్పాట్లలో భాగంగా, ఆలయ ఈవో ఎల్. రమాదేవి ఆలయ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భారీగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. దర్శనం, తాగునీరు, ప్రసాదం, పార్కింగ్, భద్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. భక్తులు సౌకర్యవంతంగా స్వామివారిని దర్శించుకునేలా సమన్వయంతో పనిచేయాలని ఈవో పేర్కొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190


# జహంగీర్ బాబు కుటుంబానికి రూ.కోటి నష్టపరిహారం ఇవ్వాలి

**విద్యుత్ ప్రమాదానికి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్**

**జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయంలో సిపిఎం వినతిపత్రం**



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పరిధిలోని శ్రీగిరిపల్లి గ్రామంలో విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన జహంగీర్ బాబు కుటుంబానికి రూ.కోటి నష్టపరిహారం, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయంలో శుక్రవారం వినతిపత్రం సమర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రమాదానికి సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. ఏఈ, లైన్ ఇన్స్పెక్టర్, లైన్మెన్‌లను విధుల నుంచి తప్పించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక లైన్మెన్ సెలవుపై ఇతర రాష్ట్రానికి వెళ్లగా, తిరిగి ఆయనే ఎల్సీ తీసుకోవడం అనుమానాస్పదమని పేర్కొన్నారు. మరమ్మత్తుల కోసం ఇతర ప్రాంతాల నుంచి లైన్మెన్‌లను పిలిపించగా వారికి స్థానిక లైన్లపై అవగాహన లేకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని అన్నారు. శ్రీగిరిపల్లి ప్రాంతంలో 2024లో కూడా ఇలాంటి ప్రమాదం జరిగి ఒక కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడని గుర్తు చేశారు. స్తంభాలపై అనేక లైన్లు ఉండటం, సరైన మరమ్మత్తులు చేయకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. జహంగీర్ బాబు మృతి చెందిన తర్వాతే అధికారులు స్తంభాలు మార్చి లైన్లు సరిచేయడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలి

వాస్తవం : ఆత్మకూర్




విద్యార్థులు పాఠశాల దశనుండే క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించాలని డిసిసి అధ్యక్షులు కూడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని సెయింట్ థెరిస్సా పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన అకాడమిక్ ఎక్సెలెన్స్ అవార్డు ప్రధాన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగాహాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జాయిస్ , అధ్యక్షతన జరిగిన సమావేశంలో, ఇనగాల మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలు, క్రమశిక్షణ, విద్యార్థి దశలో కీలకమని పాఠశాల దశ నుండే విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థులు పుస్తక జ్ఞానానికి పరిమితం కాకుండా నాయకత్వపు లక్షణాలను అలవర్చుకొని దేశానికి సమాజానికి సేవలందించాలని, పాఠశాలలో అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. అనంతరం పలు క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి- రాజు మాజీ సర్పంచ్ నాగిల్లి సామెల్, వార్డ్ సభ్యులు బయ్య కుమారస్వామి, మాజీ ఫ్యాక్స్ డైరెక్టర్ రమేష్, నాయకులు వద్దేపల్లి ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రద్ధగా చదవాలి.. ఉన్నత స్థానాల్లో స్థిరపడాలి

**కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**మండేపల్లి గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఆకస్మిక తనిఖీ**



వాస్తవం : తంగళ్ళపల్లి

విద్యార్థులు నిత్యం శ్రద్ధగా చదవాలని, ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు.తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలడకళాశాలలో కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయుల, సిబ్బంది హాజరు రిజిస్టర్, కిచెన్, స్టోర్ రూం పరిశీలించారు. స్టోర్ రూమ్ లో సరుకుల నాణ్యత తనిఖీ చేశారు. మెనూ చార్ట్ పరిశీలించి.. ఆహార పదార్థాలను పరిశీలించారు. హాస్టల్ ఆవరణలో పలు అభివృద్ధి పనుల పురోగతి పై ఆరా తీశారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులను పరీక్షల మధ్య విరామ సమయం సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. శ్రద్ధగా అన్ని పాఠ్యాంశాలు మరోసారి చదవాలని, సమాధానాలు రాయాలని సూచించారు. మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్ట్ లలో పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు.

# ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలి



వాస్తవం : దౌల్తాబాద్

యువత చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలని రజక సంఘం సభ్యులు పిలుపునిచ్చారు. శుక్రవారం దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహ స్థాపన కోసం భూమి పూజ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గ్రామ ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో చాకలి ఐలమ్మ పేరు చిరస్థాయిగా నిలిచిందన్నారు. జమీందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా ఆమె చేసిన పోరాటం అన్యాయాలకు ఎదురొడ్డి నిలిచే ధైర్యానికి ప్రతీక అని తెలిపారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన త్యాగాలు, పోరాట పటిమ ప్రతి ఒక్కరికి ఆదర్శ ప్రాయమని పేర్కొన్నారు. ఐలమ్మ చూపిన మార్గంలో నడుస్తూ సామాజిక న్యాయం సాధనకు యువత కృషి చేయాలని సూచించారు.అలాగే గ్రామంలో ఐలమ్మ విగ్రహాన్ని ప్రతిష్ఠించడం ద్వారా ఆమె సేవలను తరతరాలకు పరిచయం చేయడమే లక్ష్యమని తెలిపారు. విగ్రహ స్థాపనతో గ్రామ ప్రజల్లో చైతన్యం పెంపొందుతుందని, యువతలో పోరాట స్ఫూర్తి మరింత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు సత్తయ్య, నరసయ్య, శ్రీనివాస్, కిష్టయ్య, రాములు, కృష్ణ, సాయిలు, సురేష్,బాల నరసయ్య, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

**చెప్పేది ఒక్కటి చేసేది ఒక్కటి**

**ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరాముల సంజన**



వాస్తవం : వేములవాడ

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్ లో విద్యారంగంపై చేసిన ప్రకటనలు వాస్తవ పరిస్థితులకు పూర్తిగా విరుద్ధంగా ఉన్నాయని, విద్యపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేద ని, చెప్పేది ఒకటి చెసేది ఒకటి గా వ్యవహరించారని భార త విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) రాజన్న సిరిసిల్ల ఉపా ధ్యక్షులు శ్రీరాములు సంజన ఆరోపించారు.ఆర్థిక మంత్రి ప్రసంగంలో భారీ హామీలు, గొప్ప పదజాలం వినిపించినా, క్షేత్రస్థాయిలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలకు ఎలాంటి పరిష్కారం చూపలేదని,అంతర్గ వాస్తవానికి మొత్తం రాష్ట్ర బడ్జెట్ రూ. 3,24,234 కోట్లలో లో విద్యారంగానికి కేటాయించిన వాటా రూ. 26,674 కోట్లు కేటాయించారని,ఇది కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో మొదటి బడ్జెట్లో 15 శాతం కేటాయింపు చేస్తామని ఇచ్చిన హామీని పూర్తిగా ఈ బడ్జెట్ లో కూడా విస్మరించిందని, కనీసం 10 శాతానికి కూడా చేరుకోకపోవడం ప్రభుత్వం మాటలకూ, చేతలకూ మధ్య ఉన్న వ్యత్యాసాన్ని బహిర్గతం చేస్తోందని సంజన అన్నారు. విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్ షిప్ లు ప్రస్తావనం లేదని ఆరోపించారు. ఎన్నికల మేనిఫెస్టో హామీలను అమలు చేయలేరని ఆరోపించారు.లేనిపక్షంలో ఉద్యమ బాట తప్పదని హెచ్చరించారు.

# చైల్డ్ ఫ్రెండ్లీ అభివృద్ధికి చర్యలు

## గంగిరెడ్డుల కాలనీ చిన్నారులకు బడిబాట

వాస్తవం : చందుర్తి

మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ కమిషన్ సభ్యులు మర్రిపల్లి చందన అధ్యక్షతన జిల్లాలోని చందుర్తి మండలం సనుగుల గ్రామ పరిధిలోని గంగిరెడ్డుల కాలనీని చైల్డ్ ఫ్రెండ్లీ కాలనీగా అభివృద్ధి చేయడానికి శుక్రవారం చర్యలు చేపట్టారు.బాలల పరిరక్షణ కమిషన్ సభ్యులు మర్రిపల్లి చందన గంగిరెడ్డుల కాలనీని దత్తత తీసుకుని దాన్ని చైల్డ్ ఫ్రెండ్లీ కాలనీగా అభివృద్ధి చేయడానికి చర్యలు ప్రారంభించారు.ఈ సందర్భంగా కాలనీలోని పిల్లలకు మెరుగైన విద్య, ఆరోగ్యం, రక్షణ సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించారు. బాల్య వివాహాలు, బాల కార్మికత్వం నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతు ప్రతి పిల్లవాడు తప్పనిసరిగా పాఠశాలకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.కాలనీలో చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీని బలోపేతం చేసి, పిల్లల సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా వ్యవస్థను ఏర్పాటు చేయాలని తెలిపారు. కాలనీ వాసులతో సమావేశమై పిల్లల





విద్యా పరిస్థితులు, ఆధార్ కార్డుల నమోదు పై సమీక్ష నిర్వహించారు.ఆధార్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.జిల్లాలోని రుద్రంగి గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రాలను శుక్రవారం సందర్శించి, అక్కడి సేవలు, పౌష్టికాహారం, శిశు సంరక్షణపై సమీక్ష నిర్వహించారు. సేవల నాణ్యతను మెరుగుపరచడానికి అవసరమైన సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా రుద్రంగి మండలంలోని మానాల ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించి, మౌలిక వసతులు , తాగునీటి సరఫరా పై ఆరా తీశారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి, విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.కేజీబీవీ స్కూల్ రుద్రంగి సందర్శించి భోజన, ఇతర సదుపాయాలపై ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో సనుగుల గ్రామ సర్పంచ్ బోడిగె లావణ్య, ఉప సర్పంచ్ ఎస్ స్వామి, జిల్లా సంక్షేమ అధికారి పి లక్ష్మీరాజం, చందుర్తి మండల ఎంపీడీవో రాధా, జిల్లా బాలల పరిరక్షణ అధికారి కవిత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్కూరి ముఖేష్ , కేజీబీవీ ఎస్ వో రుద్రంగి , అంగన్ వాడీ టీచర్లు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## లంకాల దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో కలెక్టర్‌కి మెమోరాండం సమర్పణ

వాస్తవం : జూబ్లీహిల్స్

బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకాల దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. గౌతమ్ రావు సమక్షంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌కి శుక్రవారం మెమోరండం సమర్పించారు. ఈ సందర్భంగా లంకాల దీపక్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం (30 నెలల్లో) ప్రజలకు ఇచ్చిన 420 వాగ్దానాలను నెర వేర్చనందుకు, ప్రజలను వంచించిన కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం చేసిన ప్రభుత్వం గురించిన సమస్యలను వివరిస్తూ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ కి మెమోరాండం సమర్పించారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు ప్రేమ్ కుమార్, అజ



య్, ఉపాధ్యక్షులు వెంకటస్వామి, కుంభాల గంగరాజు, వీరితోపాటు జూబ్లీహిల్స్ అసెంబ్లీ బిజెపి సీనియర్ నాయకులు పులి రామ్మోహన్, బరిగెల జ్ఞానేశ్వర్, బడుగు సతీష్, రామ్‌దారి బాబు, చెన్ను స్వప్న, జ్యోతి, కార్తిక్‌రాజ్, విజయకుమార్, శివకుమార్, రాగుల సాయి, చంటి యాదవ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## గర్భిణీలు, బాలింతలకు సేవలు సక్రమంగా అందించాలి



వాస్తవం : దౌల్తాబాద్

గర్భిణీలు, బాలింతలకు అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే సేవలు సక్రమంగా, సమయానికి అందించాల్సిన అవసరం ఉందని ఉపసర్పంచ్ ఆది బాలకృష్ణ అన్నారు. దౌల్తాబాద్ తండాలో అంగన్వాడి కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. అనంతరం అంగన్వాడి కేంద్రానికి ఫర్నిచర్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి-శిశు ఆరోగ్యం సమాజ అభివృద్ధికి కీలకమని, వారికి అందే సేవల్లో ఎలాంటి లోపాలు ఉండకూడదన్నారు.అంగన్వాడి అర్హులైన ప్రతి గర్భిణీ, బాలింతకు పథకాల ప్రయోజనాలు చేరేలా చూడాలని సూచించారు. పౌష్టికాహారం నాణ్యతను కాపాడుతూ, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కేంద్రంలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సరోజ, తదితరులు పాల్గొన్నారు.

## రుద్రంగిలో చిరుత పులి సంచారంతో కలకలం

వాస్తవం : రుద్రంగి

రుద్రంగి మండలంలో చిరుత పులి సంచారంతో కలకలం నెలకొంది.రుద్రంగి శివారు గోరిలాల్వ ఏరియాలో నాగరం బొర్రయ్య అనే రైతు పొలం వద్ద ఉన్న పశువుల పాకలో కాపాల కుక్కను చిరుత చంపి తిన్నది. ఈ సందర్భంగా రైతు బొర్రయ్య మాట్లాడుతూ...ప్రతి రోజు రాత్రి ఆవులను, బర్లను పశువుల పాక వద్ద కట్టేసి వెళ్తానని, అలాగే రెండు కుక్కలను కాపలాగా కట్టేసి వెళ్తానని, శుక్రవారం ఉదయం వచ్చి చూసే సరికి ఒక కుక్కను చిరుత పులి చంపి వేసిందని ఆవేదన వ్యక్తం చేశాడు కుక్కను 8 వేల రూపాయలు పెట్టి కొనుగోలు చేసి పశువుల కు కాపలాగా ఉంచే వాడినని, దానికి





ముద్దుగా షేర్ అని పిలిచే వాడినని ఆవేదన వ్యక్తం చేస్తూచిరుత పులిని త్వరగా పట్టుకోవాలని అధికారులను వేడుకున్నాడు.గతంలో ఇదే ఏరియాలో లేగా దూడను చిరుత దాడి చేసి చంపిందని రైతులు తెలిపారు.కుక్కను చంపిన చోట పెనుగులాట జరిగినట్టు ఆనవాళ్లు కనిపించియాని రైతు తెలిపాడు.

## తహసీల్దార్‌కు సన్మానం



వాస్తవం : శంకరపట్నం

కరీంనగర్ రూరల్ మండల తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన జి.నర్సింహారావును శుక్రవారం జాతీయ మానవ హక్కుల కమిటీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మాసం సుధాకర్ పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో రైతులకు సంబంధించిన భూ సమస్యలను పారదర్శకంగా పరిష్కరించాలని కోరారు. అలాగే విద్యార్థులకు జారీ చేసే సర్టిఫికెట్లను ఆలస్యం లేకుండా అందించాలని తహసీల్దార్‌ను అభ్యర్థించారు.

## జనగణన విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

వాస్తవం : మంచిర్యాల

జనగణన-2027 తొలి విడతలో భాగంగా ఇండ్ల గణన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. శుక్రవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు ఖచ్చితమైన జనాభా గణాంకాలు కీలకమని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి యాప్ ద్వారా జనగణన ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. దేశంలో తొలిసారిగా పూర్తిగా డిజిటల్ విధానంలో జనగణన చేపడుతున్నామని పేర్కొన్నారు.మే 11 నుంచి జూన్ 9 వరకు ఇండ్ల గణన కార్యక్రమం కొనసాగుతుందని, ఏప్రిల్ మొదటి వారం నుంచి సన్నాహక పనులు



ప్రారంభమవుతాయని తెలిపారు. ఎటువంటి పొరపాట్లు లేకుండా ఖచ్చితమైన వివరాలు నమోదు చేయాలని అధికారులకు సూచించారు.శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని, సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మూడు దశాబ్దాల కృషికి గౌరవం



### జిల్లా ప్రధాన కార్యదర్శిగా పూదరి
### కార్యకర్తల విశ్వాసమే బలం
### జిల్లా రాజకీయాల్లో ముద్ర
### పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా పూధర సత్తయ్య గౌడ్

వాస్తవం : గోదావరిఖని ప్రతినిధి

పెద్దపల్లి జిల్లా టిటిఎస్ అంతర్గాం వాసి పుదరి సత్తయ్య గౌడ్ కు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పదవి దక్కడం జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీకి అంకితభావంతో పనిచేసిన నాయకుడిగా ఆయనకు ఈ బాధ్యతలు రావడం కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది.కార్యకర్తల మనసులు గెలిచిన నాయకుడు,సత్తయ్య గౌడ్ ఎప్పుడూ కార్యకర్తలతో సన్నిహితంగా ఉంటూ వారి సమస్యల పరిష్కారంలో ముందుండే నాయకుడు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకోవడం ఆయన ప్రత్యేకత. ఈ నైపుణ్యంతోనే మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు విశేష గుర్తింపు సంపాదించారు. 1990 నుంచి నిరంతర రాజకీయ ప్రయాణం.సత్తయ్య గౌడ్ రాజకీయ ప్రస్థానం 1990లో ప్రారంభమైంది.ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడిగా సేవలు,ఉమ్మడి రామగుండం బ్లాక్ కాంగ్రెస్-2 అధ్యక్షుడిగా బాధ్యతలు,2005-06లో రచ్చబండ కమిటీ ఇంచార్జ్‌గా పని,ఉమ్మడి రామగుండం కాంగ్రెస్ అధ్యక్షుడిగా సేవలు 2011 నుంచి 7 సంవత్సరాలు అంతర్గాం మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా నాయకత్వం 2017-19 మధ్య చెన్నూరులో బూత్ లెవల్ రిటర్నింగ్ ఆఫీసర్‌గా కీలక బాధ్యతలు ఈ పదవులన్నింటిలో ఆయన పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారు. జిల్లా స్థాయిలో కీలక బాధ్యతలు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఈర్ల కొమురయ్య ఉన్న సమయంలో జనరల్ సెక్రటరీగా సేవలు అందించారు. అనంతరం రాష్ట్ర, జిల్లా నాయకత్వం విశ్వాసాన్ని సంపాదించి, ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ నేతృత్వంలో రెండు సార్లు జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టడం ఆయన నాయకత్వానికి నిదర్శనం. పార్టీ బలోపేతమే లక్ష్యం, పలువురు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, బలోపేతమే తన ప్రధాన లక్ష్యమని అని స్పష్టం చేశారు. అనుభవానికి గుర్తింపు భవిష్యత్తుపై ఆశలు,మూడు దశాబ్దాలుగా పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన సత్తయ్య గౌడ్‌కు ఈ పదవి మరింత బాధ్యతను తెచ్చిందనీ పలువురు అన్నారు. ఆయన నాయకత్వంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని పార్టీ వర్గాలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.

# పశువులకు టీకాలు వేయించాలి

వాస్తవం : దౌల్తాబాద్

పశువుల ఆరోగ్య పరిరక్షణ కోసం రైతులు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని సర్పంచ్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండలం కోనాయిపల్లి గ్రామంలో పశువైద్య శాఖ ఆధ్వర్యంలో టీకాల కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు వచ్చే అంటు వ్యాధులను నివారించడంలో టీకాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పశువులకు సమయానికి టీకాలు వేయించడం ద్వారా పాలు ఉత్పత్తి పెరగడమే కాకుండా, ఆర్థిక నష్టాలను కూడా నివారించవచ్చని పేర్కొన్నారు.పశువైద్య అధికారులు మాట్లాడుతూ గాలికుంటు, ఎఫ్‌ఎండీ (ఖీవీణ) వంటి వ్యాధుల



నివారణకు టీకాలు అత్యంత అవసరమని వివరించారు. ప్రతి రైతు తన పశువుల ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ టీకాలు తప్పనిసరిగా వేయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారులు, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# మహిళ మేడలోని పుస్తెల తాడు లాక్కెళ్లిన దొంగల అరెస్ట్

### రిమాండ్‌కు తరలింపు
### సిరిసిల్ల టౌన్ సిఐ శ్రీనివాస్

వాస్తవం : సిరిసిల్ల

మహిళ మెడలో పుస్తెల తాడు లాక్కెళ్ళిన దొంగలను శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు,నిందుతుల బంగారు పుస్తెలు(4.4 గ్రాములు), ద్విచక్ర వాహనం, రెండు మొబైల్ ఫోన్ లను స్వాధీనం చేసినట్లు సిరిసిల్ల టౌన్ శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా సిరిసిల్ల టౌన్ సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ... ఈనెల 17 న రాత్రి సమయంలో సిరిసిల్ల పట్టణ పరిధిలోని సాయినగర్ లో మేర్గు లత తన ఇంటి వద్ద గేటు బయటకు రాగా ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఎదో అడ్రస్ అడుగుతున్నట్లు నటిస్తు మెడలోని బంగారు పుస్తెలను బలవంతంగా తెంపుకొని ద్విచక్ర వాహనంపై పారిపోగా, మేర్గు లత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సిసి కెమెరాల ఆధారంగా నిందుతులను సయ్యద్ మౌలాన,మంగురు ప్రకాష్ యాదవ్ లుగా గుర్తించి సాంకేతికత ఆధారంగా నిందుతుల సిరిసిల్ల కు వస్తున్నరన్న సమాచారం మేరకు రడుగు చౌరస్తా వద్ద



నిందుతులను అదుపులోకి తీసుకొని వారి వద్ద బంగారం, ద్విచక్ర వాహనం,రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని నిందుతులను రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు భాద్యతగా స్వీయారక్షణార్ధం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, గ్రామాలలో, పట్టణాల లో అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే డయల్ 100 కి లేదా, పోలీస్ వారికి సమాచారం అందించాలని కోరారు.

# ప్రజానాట్యమండలి సంగారెడ్డి జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



ఏ నాగభూషణం ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి

ప్రజానాట్యమండలి సంగారెడ్డి జిల్లా మహాసభ ఈనెల 29 నాడు సంగారెడ్డి లో జరుగుతుందని ఈ మహాసభలను కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని జిల్లా కార్యదర్శి ఏ నాగభూషణం అన్నారు శుక్రవారం సంగారెడ్డి ప్రజానాట్యమండలి జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం పి ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో కళాకారుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని ప్రభుత్వ సంక్షేమ ప థకాలు అందించాలని అర్హులైన కళాకారులకు పెన్షన్లు మం జూరు చేయాలని బస్సు సౌకర్యం కల్పించాలని రైల్వే ప్రయా ణంలో ఉచిత ప్రయాణం ఇవ్వాలని కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆయన అన్నారు లేనియెడల కళాకారుల సమస్యలపై ఈ మహాసభలో భవిష్యత్ కార్యాచరణ తయారు చేసి ఉద్యమిస్తామని అన్నారు అదేవిధంగా మహాసభల సంద ర్భంగా రేపు జిల్లా కేంద్రంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చే యడం జరిగింది అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేస్తారని విజ్ఞప్తి చేస్తున్నాన్నారు. సమావేశంలో జిల్లా నాయకులు ఏసు రాజు కృష్ణ దుర్గేష్ అపురూప్ సుధాకర్ విరాజు పాల్గొన్నారు.

# వేంపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో



# క్రీడాకారులకు కిట్ల పంపిణీ

వాస్తవం : ముప్కాల్

మండల కేంద్రంలోని వేంపల్లిలో ఈ రోజు గ్రామ పంచాయతీ పాలక వర్గం ఆధ్వర్యంలో వేంపల్లి గ్రామశీలోని క్రీడాకారులకు క్రికెట్ కిట్టు,, వాలీబాల్ కిట్టు ఇవ్వడం జరిగింది.. యువకులు ఇతర ఆలోచనకు వెళ్లకుండా క్రీడా సామాగ్రి ఇచ్చినశీదున వారి దుష్టి మల్లించే విదంగా ఉంటుంది అని గ్రామ పాలక వర్గ సభ్యుల ఆలోచన మేరకు ఈ నిర్ణయం తీసు



# రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి కేటాయింపులు నామమాత్రమే

## టి ఆర్ టి ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్



వాస్తవం : సిరిసిల్ల

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్ లో విద్యా రంగానికి చేసిన కేటాయింపులు నామమాత్రంగా ఉన్నాయని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టి ఆర్ టి ఎఫ్) అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ ఆరోపించారు.ప్రభుత్వం మొత్తం బడ్జెట్ వ్యయాన్ని రూ.3,24,234 కోట్లుగా చూపినప్పటికీ, విద్యారంగానికి కేటాయించిన రూ.26,674 కోట్లు మొత్తం బడ్జెట్‌లో కేవలం 8.23 శాతం మాత్రమేనని వారు స్పష్టం చేశారు. గత ఏడాదితో పోలిస్తే ఈ వాటా కేవలం 0.65 శాతం మేర మాత్రమే పెరిగిందని, ఇది విద్యా వ్యవస్థ పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆకునూరి మురళి నేతృత్వంలోని విద్యా కమిషన్ నివేదికను ప్రస్తావిస్తూ, బడ్జెట్‌లో కనీసం ఐదు శాతం కూడా పాఠశాలల అభివృద్ధికి నిధులు దొరకటం లేద ని, కమిషన్ ఎత్తి చూపిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ త న మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన 15 శాతం నిధులను విద్యాశా ఖకు కేటాయించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఈ అరకొ ర నిధులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ నిర్వహణ అసాధ్యమని వా రు పేర్కొన్నారు. అదే విధంగా పెండింగులో ఉన్న పి ఆర్ సి, సర్వ శిక్ష అభియాన్, కేజీబీవీ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ ప్రస్తావనే బడ్జెట్‌లో లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే విద్యారంగానికి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు 15 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు .

# మియాపూర్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్,యలమంచి ఉదయ్ కిరణ్





వాస్తవం: శేర్లింగంపల్లి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి క్రీడా రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించడం అభినందనీయమ ని, యువత క్రీడల్లో ప్రతిభ కనబరచాలని పిలుపునిచ్చారని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ తెలిపారు.ఈరోజు మియాపూర్ మెట్రో గ్రౌండ్‌లో నేటి నుండి 22వ తేదీ వరకు నిర్వహించబడనున్న క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక యువతతో కలిసి ఉత్సాహంగా క్రికెట్ ఆడుతూ వారి ని క్రీడల పట్ల ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన నాయకులు వీరేందర్ గౌడ్, కావూరి ప్రసాద్, యలమంచి ఉదయ్ కిరణ్, పట్వారీ శశిధర్, కట్ల శేఖర్ రెడ్డి, రాజధర్మ రెడ్డి, రాజి రెడ్డి, బిఎస్ఎన్ సాయి, రాంచందర్ గౌడ్, వాసు, సంగమేష్, రమేష్, శ్రీనివాస్ ముదిరాజ్, బలింగ్ సురేష్ గౌడ్, సాయి యాదవ్, ప్రియదర్శిని, శంకర్, దివాకర్ రెడ్డి, రవి కుమార్, రత్నాచారి, శరత్, రాధాకృష్ణ, ప్రవీణ్, సతీష్, కామినేని వాసు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పర్వతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపై ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



వాస్తవం : పర్వతగిరి

వరంగల్ జిల్లాలోని పర్వతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి, వైద్య సేవల అమలుపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు కలెక్టర్‌తో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలోని ఓపీ రిజిస్టర్, హాజరు నమోదు పుస్తకాలు, ఔషధ నిల్వలు, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి పలు సూచనలు చేశారు.ప్రత్యేకంగా ఆసుపత్రి పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. అలాగే ప్రజల్లో వివాహ వయస్సుపై అవగాహన కల్పించి బాల్య వివాహాలను నిరోధించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో శిథిలావస్థలో ఉన్న భవనాలను తొలగించేందుకు అవసరమైన అనుమతులు పొందిన అనంతరం వెంటనే వాటిని తొలగించాలని ఆదేశించారు గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా పరిసరాల పరిశుభ్రతను నిరంతరం నిర్వహించాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ, కలెక్టర్ ఆదేశాల మేరకు సూచించిన పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్దేశించిన లక్ష్యాలను సమయానుకూలంగా సాధిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చిదురు శంకర్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ రాజ్, డాక్టర్ మౌనిక, రెవెన్యూ, పంచాయతీరాజ్ మరియు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# కదం తొక్కిన ఆశా వర్కర్లు

## క్యాంప్ ఆఫీస్ ముట్టడికి యత్నం,అడ్డుకున్న పోలీసులు, పోలీస్ స్టేషన్‌కు తరలింపు






వాస్తవం : హుస్నాబాద్

తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ ఆశా వర్కర్లు కదం తొక్కారు. మంత్రుల కార్యాలయానికి వెళ్లి వినతి పత్రం సమర్పించాలనే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హుస్నాబాద్ లోని మంత్రి పొన్నం కార్యాలయాన్ని ముట్టడించడానికి యత్నించారు. కానీ పోలీసులు ఎక్కడి వారిని అక్కడే అరెస్టు చేశారు. హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ కు సుమారు 50 మంది ఆశా వర్కర్లను మరియు అక్కన్నపేటలో గల ఆశా కార్యకర్తలను అక్కడే అరెస్టు చేశారు. అలాగే సిద్దిపేట నుండి హుస్నాబాద్ కు వచ్చిన ఆశా కార్యకర్తలను, కోహెడ నుండి వచ్చిన వారిని సుమారు 65 మందిని అక్కన్నపేట పోలీస్ స్టేషన్ కు తరలించారు. కాగా రోజువారీగా గ్రామాల్లో కష్టపడి పని చేసే తమకు చాలీచాలని జీతాలు ఇచ్చి అరిగోస పెడుతుందని, ప్రజల కోసం నిరంతరం గ్రామాల్లో పని చేసినప్పటికీ సరియైన భృతి లభించడం లేదని అక్కన్నపేట మండల ఆశా కార్యకర్తల సంఘం అధ్యక్షురాలు పూజ ఆవేదన వ్యక్తం చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా ఆశా వర్కర్లకు నెలకు రూ.18,000 జీతం పెంచుతామని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చి మభ్యపెడుతుందని, కనీసం ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని హుస్నాబాద్ మండల ఆశా వర్కర్ల సంఘం అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి ఆవేదన వెళ్ళగక్కారు. తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చేంతవరకు పోరాటం కొనసాగిస్తామని చెప్పారు.ఆశా వర్కర్లు చేపట్టిన మంత్రి కార్యాలయం ముట్టడికి బీఆర్ఎస్ మరియు బీఎస్పీ, సీఐటియు మద్దతు తెలిపాయి. ఆశా కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేయడాన్ని బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మల్లికార్జున్ రెడ్డి ఖండించారు. వారి యొక్క డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చేందుకు చర్చలకు పిలవాలని డిమాండ్ చేశారు. అలాగే బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి రవీందర్ గౌడ్ వారిని అరెస్టు చేయడాన్ని విభేదించారు. ఆశా వర్కర్ల డిమాండ్లను నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రభుత్వం పద్ధతి మార్చుకొని వారి యొక్క డిమాండ్లను నెరవేర్చేందుకు కృషి చేయాలని ఘంటాపదంగా చెప్పారు. అలాగే సీఐటియు ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయానికి వెళ్తున్న ఆశా వర్కర్లను పోలీసులు అడ్డుకోవడంతో ఆశా వర్కర్లు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. పోలీసులు నచ్చచెప్పే ప్రయత్నం చేసినప్పటికీ వినకపోవడంతో వారిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించడాన్ని సీఐటియు నాయకులు ఖండించారు.

# రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలపై నిరాశ

## బడ్జెట్లో నిధుల కేటాయింపు లేక ఆవేదన
## జిల్లా ప్రధాన కార్యదర్శి జాలి మహేందర్ రెడ్డి

వాస్తవం : శంకరపట్నం

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో మార్చి 2024 నుండి నేటి వరకు పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు సంబంధించిన బకాయిలు చెల్లించడానికి సుమారు పదివేల కోట్ల అవసరం ఉన్నాయి. కానీ పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు రెండు సంవత్సరాలైనా వారికి ఇవ్వవలసిన గ్రాట్యుటీ, లీవెన్ క్యాష్మెంట్, కమ్యూటేషన్( సి వి పి ), జనరల్ ప్రావిడెంట్ ఫండ్, టి జి ఎల్ ఐ సి, డి ఏ బకాయిలు చెల్లించవలసి ఉన్నది. పదవీ విరమణ పొందిన తర్వాత వచ్చిన డబ్బులతో కూతుర్ల వివాహము, నూతన గృహాలు నిర్మించుకోవడం, లాంటి అవసరాలకు వినియోగించుకుంటామని గంపడాశతో ఎదురుచూసిన పదవీ విరమణ చెందిన ఉద్యోగులకు ఈ ప్రభుత్వం మొండి చేయి చూపడం సరి అయింది కాదు. ఆర్థిక ఇబ్బందులతో మనోవేదనకు గురై వ్యాధిగ్రస్తులై చికిత్సలు చేయించుకొనడానికి డబ్బులు లేక 100 మంది వరకు ప్రాణాలు సైతం విడిచినారు. అయినప్పటికీ ప్రభుత్వంలో కనికరం లేదు. కనీసం ఈ బడ్జెట్ లో నైనా పదవీ విరమణ చెందిన ఉద్యోగుల బకాయిలు చెల్లించుటకు నిధులు కేటాయిస్తారని ఎదురు చూశారు. కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి ఎన్నికల ముందు పెండింగ్ లో ఉన్న డీఎలు ఇస్తామని, వెంటనే వేతన సవరణ సిఫారసులను అమలు చేస్తామని, ఉద్యోగుల సమ స్యలన్ని పరిష్కరిస్తామని వారి మేనిఫెస్టోలో పెట్టారు. కానీ ఇప్పుడు చేస్తున్నది ఏమిటి ఉద్యోగులను పట్టించుకోకపోవడం, పదవీ విరమణ పొందిన వారిని మరి దారుణంగా అవమాని ంచడం, 40 సంవత్సరాలు ఉద్యోగులు గా పనిచేసే ప్రభుత్వ కార్యక్రమాలను, ప్రజలకు చేర వేసి సేవలు చేసిన వారిని సైతం పట్టించుకోకపోవడం మరీ దారుణం. ఈ బడ్జెట్ లో నైనా పదవి విరమణ పొందిన వారి కోసం బకాయిలు చెల్లిం చడానికి సపరేటుగా నిధులు కేటాయిస్తారని ఆశించామని, కానీ ప్రభుత్వంమమ్మల్ని నిరాశకు గురి చేసిందని తెలంగాణ రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కరీ ంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాలి మహేందర్ రెడ్డి ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు.



## ఎస్సై ఆధ్వర్యంలో గ్రామస్తులకు అవగాహన



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం మల్యాల గ్రామంలో ఎస్సై జిల్లెల్ల రమేష్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు సైబర్ నేరాలు, రోడ్డు భద్రత నియమాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఓటిపిలు, పిన్ నెంబర్లు వంటివి ఎవరికి చెప్పకూడదని సూచించారు. అలాగే వాహనదారులు సరైన పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. వాహన ప్రమాదాల నుండి ప్రాణాలు కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించాలని, మద్యం తాగి వాహనాలు నడపకూడదని ఒకే వాహనంపై ముగ్గురు ప్రయాణించకూడదని తెలిపారు. మైనర్లు వాహనాలు నడపడంతో ప్రమాదాలు జరుగుతాయని, మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రుల పై కూడా కేసులు నమోదవుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామంలోని ప్రధాన సమస్యలను తక్షణమే పరిష్కరించాలి : కలెక్టర్‌కు వినతిపత్రం

## గ్రామ సర్పంచ్ ఎరుకల అంజి

వాస్తవం : రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఎలుకల పల్లి గ్రామం గ్రామంలోని ప్రధాన సమస్యలపై కలెక్టర్‌కు గ్రామ సర్పంచ్ ఎరుకల అంజి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎరుకల అంజి మాట్లాడుతూ గ్రామంలో ప్రజలుఎదుర్కొంటున్నటువంటి ప్రధాన సమస్యలపై గ్రామ ప్రజల పక్షాన సర్పంచ్ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ను కలిసి గ్రామంలో ఉన్నటువంటి మేజర్ సమస్యలను కలెక్టర్ కు విన్నవించి మా గ్రామం అభివృద్ధి జరగాలంటే మా గ్రామానికి ప్రత్యేక నిధులు కేటాయించి మా గ్రామం అభివృద్ధి చెందేలా, చెందడానికి మా గ్రామానికి నిధులు కేటాయించాలని జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించడం జరిగిందని గ్రామ సర్పంచ్ ఎరుకల అంజి తెలిపారు. ఈ కార్యక్రమంలో



గ్రామ సర్పంచ్ ఎరుకల అంజి, మాజీ సర్పంచ్ చిట్టబోయిన రాజ్ కుమార్ పాల్గొన్నారు.


రెండు తెలుగు రాష్ట్రాల్లో అశేష పాఠకాదరణ పొందిన
వాస్తవం డిజిటల్ పత్రిక
ఆర్ఎన్ఐ అనుమతులున్న
జనోదయ ప్రింట్ పత్రికలకు
రాజకీయ,
ఆర్థిక,సామాజిక,సాహిత్య
వ్యాసాలతోపాటు
ఇతర వార్తల కవరేజీ
సమాచారాన్ని పంపడానికి
ఆహ్వానం
8074124190
9618616110







మానసాని కృష్ణా రెడ్డి
వాస్తవం,జనోదయ
తెలుగు దినపత్రికల
ప్రధాన సంపాదకులు
Manasani Krishna Reddy



జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్ హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

వాస్తవం



# రైతు మహోత్సవ వేడుక

## వీర్నపల్లి రైతులు తరలి రావాలి

## వ్యవసాయ అధికారి ఫాజిల్



వాస్తవం : వీర్నపల్లి 22వ తారీకు నా సిద్దిపేట జిల్లా , నంగునూరు మండలం, నర్మెట్ట గ్రామంలో తెలంగాణ రైతు మహోత్సవం జరుపబడును. వ్యవసాయప్రదర్శన స్టాళ్లు మరియు రైతులు శాస్త్రవేత్తల చర్చ గోష్టి జరుపబడును. ఈ స్టాల్ లలో ఆధునిక పద్ధతులై న వ్యవసాయ పరికరాలు మరియు పనిముట్లు, రకరకాల విత్తనాలు అన్ని కూడా స్టాళ్లలో ఉంచబడును. అని మండల వ్యవసాయ అధికారి ఫాజిల్ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తారని తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో పాల్గొనే వీర్నపల్లి రైతులు తేదీ 22 /03/2026 రోజున మధ్యాహ్నం ఒకటి గంటలకు బస్సు సౌకర్యం వ్యవసాయ శాఖ ద్వారా ఏర్పాటు చేయటం జరుగుతుంది అని తెలిపారు. అట్టి కార్యక్రమం లో పాల్గొనే రైతులు వ్యవసాయ అధికారి ఫాజిల్ కి తెల్ప గలరని ఆయన తెలిపారు.

# తిరుమలగిరి పోలీస్ స్టేషన్‌లో రికార్డ్‌లు పరిశీలించిన జిల్లా ఎస్పి నరసింహా

## అధికారులతో కలిసి ట్రాఫిక్ నియంత్రణపై విశ్లేషణ

## రోడ్డును ఆక్రమించి వ్యాపారలునిర్వయిస్తే చర్యలు తప్పవు

వాస్తవం : తిరుమలగిరి

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఎస్. పి నరసింహ ఐపిఎస్ శుక్రవారం తిరుమలగిరి పోలీస్ స్టేషన్ లో రికార్డులు తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు, ఫిర్యాదుల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని, రికార్డులు త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ వారికి భరోసా కల్పించాలని సూచించారు. ప్రజా సమస్యలపై సమాచారం అందిన వెంటనే వేగంగా స్పందిస్తూ ఎఫ్ ఐ ఆర్ ఎట్ డోర్ స్టెప్ విధానం ద్వారా బాధితుల వద్దనే కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. సామాజిక కార్యక్రమాల ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని, సైబర్ మోసాలు రోడ్డు ప్రమాదాలు, మహిళల భద్రతపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. సిబ్బంది అందరూ జట్టుగా పనిచేస్తూ మంచి ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం సంబంధిత అధికారులతో కలిసి స్థానిక తెలంగాణ చౌరస్తా లో ట్రాఫిక్ ను, రోడ్లను, ప్రధాన జంక్షన్ లను, రోడ్డు ప్రమాద స్థలాలను పరిశీలించారు. తిరుమలగిరి పట్టణంలో ట్రాఫిక్ సమస్యను పునరుద్ధరించడానికి ప్రత్యేక కార్యచరణ, ఆపరేషన్ రోప్ అనే కార్యక్రమం ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను





గుర్తించి వేగవంతంగా వాటిని పునరుద్ధరించాలని సిఐ, ఎస్ఐల కు సూచించారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలపై మున్సిపల్ అధికారులతో సమన్వయంగా పనిచేస్తూ వేగంగా పనిచేయాలని అన్నారు. వ్యాపారులు రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించవద్దని హెచ్చరించారు. రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించడం వల్ల వచ్చి పోయే వాహనాలకు ఇబ్బంది కలిగి ప్రమాదాల బారిన పడుతున్నారని అన్నారు. అరైవ్ - అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణ పట్ల ప్రజలను చైతన్యవంతం చేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావ్, ఎస్సై వెంకట్ రెడ్డి, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# తైబజార్, పశువుల సంత వేలం

## రూ.89 లక్షల ఆదాయం

## తైబజార్ రూ.70 లక్షలకు, పశువుల సంత రూ.19 లక్షలకు కేటాయింపు

## చైర్‌పర్సన్ చందన రవీందర్ అధ్యక్షతన కార్యక్రమం

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

2026- 27 ఆర్థిక సంవత్సరానికి గజ్వేల్ మున్సిపాలిటీలో



నిర్వహించిన తైబజార్, పశువుల సంత వేలంపాట ద్వారా మొత్తం రూ.89 లక్షల ఆదాయం లభించింది. శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్ అధ్యక్షతన, కమిషనర్ ఆర్. వెంకట గోపాల్ ఆధ్వర్యంలో కార్యాలయంలో వేలంపాట నిర్వహించారు. తైబజార్ వేలంలో 21 మంది పాల్గొనగా, అత్యధికంగా ఈ. భిక్షపతి రూ.70 లక్షలకు దక్కించుకున్నారు. పశువుల సంత వేలంలో 32 మంది పాల్గొనగా, టి. రాజేశం రూ.19 లక్షలకు అత్యధికంగా వేలం పాడి సంతను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, మేనేజర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యారంగంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

## బడ్జెట్‌లో విద్యారంగానికి ప్రభుత్వం మొండిచేయి

## ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు కళ్యాణ్ కుమార్

వాస్తవం : సిరిసిల్ల

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026- 27 బడ్జెట్ లో విద్యారంగంపై చేసిన ప్రకటనలు వాస్తవ పరిస్థితులకు పూర్తిగా విరుద్ధంగా ఉన్నాయని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు కళ్యాణ్ కుమార్ విమర్శించారు. ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో భారీ హామీలు గొప్ప పదజాలం వినిపించిన క్షేత్రస్థాయిలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలకు ఎలాంటి పరిష్కారం చూపలేదని అన్నారు.బడ్జెట్ ప్రసంగంలో నాణ్యమైన విద్య, అంతర్జాతీయ ప్రమాణాలు,డిజిటల్ అభివృద్ధి వంటి పదజాలంతో మాయజాలం సృష్టించిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని అన్నారు.



మొత్తం రూపాయలు 3.24.234 కోట్ల బడ్జెట్ లో విద్యకు కేవలం 26.674 కోట్లు (8.22 శాతం) మాత్రమే కేటాయించడం దారుణమని అన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో మొదటి బడ్జెట్ లోనే 15 శాతం కేటాయిస్తామని చెప్పిన హామీని కూడా నిలబెట్టుకో లేకపోయిందని అన్నారు.

మండలానికి ఒక ఇంటర్నేషనల్ పాఠశాల పేరుతో చేసిన ప్రకటనలు కూడా కేవలం ప్రచారమైనని తెలంగాణ పబ్లిక్ స్కూల్ పేరుతో 5000 కోట్లు కేటాయించినప్పటికీ, విద్యా కమిషన్ సిఫారసులకు అనుగుణంగా సరైన ప్రణాళిక గమనర్హమని అన్నారు. ఇప్పటికే ఉన్న ప్రభుత్వ పాఠశాలలను బలహీనపరుస్తు ఈ విధానాన్ని ముందుకు తీసుకెళుతున్న ప్రభుత్వం చర్యలను ఖండించారు.ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లో విషయంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు.రూ. 4.343కోట్లు కేటాయించినట్లు చెప్పిన గత బకాయిలపై ఎలాంటి స్పష్టత కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వలేదని, సుమారు రూ. 9500 కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయిన పరిస్థితిలో వాటి చెల్లింపు పై ప్రణాళిక లేకపోవడం విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడడం సరైనది కాదని హెచ్చరించారు. అలాగే ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, ఐటిఐ విద్యార్థులకు నెలకు రూ. 2000 స్కాలర్షిప్ వంటి ప్రకటనలు ఉన్నా వాటికి అమలుపై స్పష్టత అవసరమని అన్నారు.తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ లో చెర్చి సవరణలు చేయాలని కోరారు. విద్యకు కనీసం 30 శాతం శాతం కేటాయింపు చేయాలని, పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లో తక్షణమే చెల్లింపు చేయాలని, ప్రభుత్వ యూనివర్సిటీలకు నిధులు విడుదల చేసి ఖాళీగా ఉన్న టీచర్, అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.చేస్తుంది ప్రభుత్వం మాటలకు పరిమితం కాకుండా చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు సమీకరించి బడ్జెట్ పత్రాలను దహన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# వరి ధాన్యం సేకరణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

### రైతులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలి
### రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్





**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

యాసంగి సీజన్ (2025-26) వరి ధాన్యం సేకరణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. యాసంగి సీజన్ ధాన్యం కొనుగోళ్లపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో పౌర సరఫరాల శాఖ ఆద్వర్యంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించగా, ముఖ్య అతిథిగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.వరి ధాన్యం సేకరణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గన్ని సంచుల లభ్యతపై చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..జిల్లాలో 4,00,000 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయ అధికారులు అంచవేశారని, దాదాపు 2,70,000 నుంచి 3లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఐకేపీ 159, పీఏసీ ఎస్ 73, డీసీఎంఎస్ 1, మెప్మా ఆద్వర్యంలో 7 మొత్తం 240 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. టార్పాలిన్లు 5,839, తేమ యంత్రాలు 507, ఎలక్ట్రానిక్ వేయింగ్ స్కేల్స్ 700, ప్యాడీ క్లీనర్లు 606, డిజిటల్ గ్రైన్ క్యాలివర్స్ 270, హస్క్ రిమూవర్ 270, డ్రైయర్లు 2 అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్లు త్వరలో పంపిణీ చేస్తామని కలెక్టర్ తెలిపారు.వరి కోతలకు అనుగుణంగా ఆయా ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో టెంట్లు, నీటి సౌకర్యం, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో మద్దతు ధర, రైతులకు సూచనలు చేసే ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతుల పంట కోతలకు అనుగుణంగా టోకెన్లు ఇవ్వాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం తరలించేలా అవగాహన కల్పించాలని సూచించారు. అకాల వర్షాల వివరాలు ఈ సారి వాతావరణ శాఖ నుంచి ఎప్పటికప్పుడు ఇస్తామని, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైస్ మిల్లర్లు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు వివరాలు ఆన్లైన్ చేసి రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూడాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు వచ్చే ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దించుకొని సహకరించాలని, లారీల కాంట్రాక్టర్లు తాము అగ్రిమెంట్ ప్రకారం వాహనాలు అందుబాటులో పెట్టాలని, రైతులకు ఇబ్బంది కాకుండా చూడాలని, రవాణా శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. సీఎంఆర్ ఇవ్వాలి..రైస్ మిల్లర్లు సీఎంఆర్ గడువులోగా అందించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. యాసంగి సీజన్ ధాన్యానికి బ్యాంక్ గ్యారంటీలు అందించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యం దించుకునేందుకు హమాలీలను నియమించాలని, ఎక్కడా ఇబ్బంది లేకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేసుకోవాలని స్పష్టం చేశారు. రైస్ మిల్లర్ల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని హామీ ఇచ్చారు.ఈసమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీసీఎస్ఓ బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, డీఆర్ డీఓ గీత, వ్యవసాయ, సహకార శాఖ అధికారులు, రైస్ మిల్లర్లు, వ్యవసాయ, మెప్మా అధికారులు, పీఏసీఎస్ బాధ్యులు, లారీ కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 22న నర్మెట్టకు సీఎం రేవంత్ రెడ్డి రాక

### ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభం, రైతులకు అంకితం
### రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధుల విడుదల
### రైతు సదస్సును విజయవంతం చేయాలని పిలుపు
### మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి



**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి**

ఈ నెల 22వ తేదీన నర్మెట్టలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించి రైతులకు అంకితం చేయనున్నట్లు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి తెలిపారు. శుక్రవారం వర్గల్ మండలం అంబర్‌పేటలో సర్పంచ్ భాగ్యలక్ష్మి కుమార్ యాదవ్‌తో కలిసి సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సిద్దిపేట జిల్లాతో పాటు సమీప ప్రాంతాల రైతులు సాగు చేస్తున్న ఆయిల్ ఫామ్ పంటకు ఈ ఫ్యాక్టరీ ఎంతో ఉపయోగపడుతుందని, దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న సమస్యకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. రైతు సంబరాల సందర్భంగా నిర్వహించే ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి రైతులు, పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. అదే రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులను విడుదల చేయనున్నట్లు తెలిపారు. రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వరి పంటతో పాటు ఆయిల్ ఫామ్ సాగుకు ప్రోత్సాహకాలు అందజేస్తోందని, సబ్సిడీల ద్వారా రైతులకు అండగా నిలుస్తోందని చెప్పారు. గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతూ అవసరమైన నిధులు మంజూరు చేస్తున్నారని, అర్హులైన ప్రతి పేదకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందజేస్తున్నట్లు వివరించారు. గ్రామాల అభివృద్ధి కోసం రూ.5 కోట్ల 41 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ మోహన్, మాజీ మండల అధ్యక్షుడు సదానంద రెడ్డి, కాంగ్రెస్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వెంకటేష్, మాజీ ఎంపీటీసీ నీల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగ ఏర్పాట్లను పరిశీలించిన వేములవాడ మున్సిపల్ చైర్మన్



**వాస్తవం : వేములవాడ**

పవిత్ర రంజాన్ పండుగ నిర్వహించేందుకు వేములవాడ పట్టణంలోని ఈద్గా వద్ద వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్ ల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. స్థలాలను శుక్రవారం పరిశీలించారు.ప్రార్థనలకు వచ్చే ముస్లిం సోదర సోదరీమణులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, శుభ్రత, లైటింగ్, పార్కింగ్ వంటి అన్ని వసతులను సమకూర్చుతున్నట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ఈద్గా వద్ద జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. అక్కడి సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చి, అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్‌తో పాటు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# విద్యాలయ భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి



### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వాస్తవం : మంచిర్యాల**

జిల్లాలోని నెన్నెల మండల కేంద్రంలో కొనసాగుతున్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం అకాడమిక్ బ్లాక్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పరిశీలించి, వాటిని వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు నిర్మాణ పనులు సమయానికి పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు.అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల హాజరు, తరగతి గదులు, పారిశుధ్యం వంటి అంశాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యాసన సామర్థ్యాన్ని అంచనా వేసి, నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం, శుద్ధమైన త్రాగునీరు అందించాలని సూచించారు.గ్రామంలో పారిశుధ్య నిర్వహణ, చెత్త వర్గీకరణ, నర్సరీ నిర్వహణ వంటి అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. చిత్తాపూర్ గ్రామంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలను కూడా సందర్శించి విద్యార్థుల ఆరోగ్యం, మధ్యాహ్న భోజనం నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మొహమ్మద్ అబ్దుల్ హై తదితర అధికారులు పాల్గొన్నారు.

## ప్రమాదపుటంచున
# ప్రాంతీయ పశువైద్యశాల భవనం

**శిథిలావస్థకు చేరినా పట్టించుకోని పాలకుల వైనం**

**వాస్తవం : మంథని**




మంథని మండల కేంద్రంలోని ప్రాంతీయ పశు వైద్యశాల శిథిలావస్థకు చేరింది. ఇందులో పనిచేస్తున్న సిబ్బంది ప్రాణాల చేతిలో పెట్టుకొని భయం భయంగా విధులు నిర్వహిస్తున్నారు. 10 సంవత్సరాలుగా దినదిన గండం నూరేళ్ల ఆయుష్షు అన్న చందంగా పశువుల దవాఖాన పరిస్థితి ఉంది. మాకు నూతన భవనం నిర్మించి ఇవ్వండి మహాప్రభో అని సర్కారుకు ఎన్నిసార్లు విన్నపాల ద్వారా మొరపెట్టుకున్న పట్టించుకునే వారే కరు వయ్యారని సిబ్బంది వాపోతున్నారు. వ్యా ధుల బారిన పడిన పశువులు, గేదెలు, గొర్రెలు, మేకలను, కుక్కలను స్థానిక రైతులు, ప్రజలు తీసుకు వచ్చి వైద్యం చేయించుకుంటారు. మంథని మండల కేంద్రంలో శిథిలావస్థకు చేరి అద్దె భవ నాల్లో ఉంటున్న కార్యాలయాలలో పశువుల దవాఖాన కూడా చేరిపోయింది. ఇప్పటికైనా ఇక్కడి పాలకులు పట్టించు కుని నూతన భవనం మంజూరు చేయిం చాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.

## తాగునీటి
# వృథాను అరికట్టాలి

**మున్సిపల్ కమిషనర్ మనోహర్**



**వాస్తవం, మంథని:** మంథని మున్సిపాలిటీ పరిధిలోని 13 వార్డులలో మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేస్తున్న నీటిని వృథా చేయవద్దని కమిషనర్ మనోహర్ పట్టణ ప్రజలకు సూచించారు.అలాగే ఇంటి పన్నులు, నల్లా పన్నులు సకాలంలో చెల్లించాలని, పశువులను వీధుల్లో వదిలిపెట్టవద్దని ఆటోకు మైకులు పెట్టి ప్రచారం చేస్తున్నారు. పై అంశాలను ఉల్లంఘించిన వారిపై మున్సిపాలిటీ చట్టం ప్రకారం చర్యలు తీసుకొనబడతాయని పేర్కొన్నారు.

# ముగిసిన బడ్జెట్ ప్రసంగం..

**అసెంబ్లీ సోమవారానికి వాయిదా**



**హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీ సోమవారానికి వాయిదాపడింది. ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్‌ను ప్రవేశపెట్టి, ప్రసంగాన్ని ముగించిన అనంతరం స్పీకర్ సభను వాయిదా వేశారు. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టారు. అయితే బడ్జెట్‌ను ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా విమర్శించింది. బడ్జెట్ పూర్తిగా మోసమంటూ ప్రభుత్వంపై మండి పడింది. భట్టి బడ్జెట్ ప్రసంగం చేస్తుండగా బీఆర్ఎస్ స భ్యులు బడ్జెట్‌ను నిరసిస్తూ నినాదాలు మొదలుపెట్టారు. ఈ బడ్జెట్‌తో బడుగుబలహీన వర్గాలకు ఎలాంటి లాభం లేదని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. చివరికి బడ్జెట్‌ను నిరసిస్తూ ప్రతిపక్ష సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. అంతకు ముందు బీఆర్ఎస్ సభ్యుల నినాదాలతో సభలో గందరగోళం నెలకొన్నది.కాగా ఉపముఖ్యమంత్రి భట్టి శుక్రవారం రూ.3,24,234 కోట్ల విలువైన బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. రెవెన్యూ వ్యయం రూ.2,34,406 కోట్లుగా, మూలధన వ్యయం రూ.47,267 కోట్లుగా, తలసరి ఆదాయం రూ.4,18,931 కోట్లుగా పేర్కొన్నారు. రాష్ట్ర వృద్ధి రేటు 10.2 శాతంగా ప్రకటించారు. అనంతరం వివిధ శాఖలకు కేటాయింపుల వివరాలను వెల్లడించారు.

## అసెంబ్లీ నుంచి
# బీఆర్ఎస్ వాకౌట్..

**బడ్జెట్ ప్రతులను చింపిపారేసిన ప్రతిపక్ష సభ్యులు**




**హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీలో ఇవాళ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా మోసమని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ మండిపడింది. బడ్జెట్‌ను నిరసిస్తూ ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు బడ్జెట్ ప్రతులను చింపిపారేశారు. అనంతరం సభ నుంచి వాకౌట్ చేశారు. దాంతో అసెంబ్లీలో ఒక్కసారిగా తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్‌కు నిరసనగా ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగం ప్రారంభించగానే.. బీఆర్ఎస్ సభ్యులు వినూత్న రీతిలో తమ నిరసన వ్యక్తంచేశారు. ప్రభుత్వం ప్రజలను 'చెవిలో పూలు' పెట్టి మోసం చేస్తోందంటూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ చెవుల్లో పూలు పెట్టుకుని సభ నుంచి బయటికి వచ్చారు.ముందుగా బడ్జెట్ ప్రసంగం మొదలవగానే.. ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేశారు. ముఖ్యంగా 'ఆరు గ్యారంటీల' అమలు తీరుపై వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. అనంతరం సభ నుంచి బయటికి వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శాసనసభ ఎంట్రీ వద్దకు చేరుకుని ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. 'తులం బంగారం మోసం మోసం' అని నినాదాలు చేస్తూ ప్రభుత్వం పేద మహిళలను వంచించిందని విమర్శించారు. 'రెండు లక్షల ఉద్యోగాలు మోసం మోసం' అని నినదిస్తూ యువతకు ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవడంలో విఫలమైందని మండిపడ్డారు. ఇక 'బడ్జెట్ మోసం మోసం' అని నినాదాలు చేస్తూ ఈ బడ్జెట్‌లో పేదలకు, రైతులకు, మహిళలకు ఎలాంటి న్యాయం జరగలేదని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు.

## రాష్ట్ర మొత్తం బడ్జెట్
# 3,24,234 కోట్లు..

**ఏ శాఖకు ఎన్ని కోట్లు అంటే ..**



తెలంగాణ ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టారు. రాష్ట్ర బడ్జెట్ మొత్తం విలువ రూ.3,24,234 కోట్లుగా ఆయన వెల్లడించారు. రెవెన్యూ వ్యయం రూ.2,34,406 కోట్లుగా, మూలధన వ్యయం రూ.47,267 కోట్లు, తలసరి ఆదాయం రూ.4,18,931 కోట్లుగా పేర్కొన్నారు. రాష్ట్ర వృద్ధి రేటు 10.2 శాతమని ప్రకటించారు.ఈ బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖకు 26,674 కోట్లు, వ్యవసాయ శాఖకు 23,179 కోట్లు, విద్యుత్ శాఖకు 21,285 కోట్లు, పౌరసరఫరాల శాఖకు 7,366 కోట్లు, పశు సంవర్ధక శాఖకు 1,529 కోట్లు, వైద్య శాఖకు 13,679 కోట్లు, కార్మిక శాఖకు 998 కోట్లు, పర్యాటక రంగానికి 1,224 కోట్లు, మహిళా శిశు సంక్షేమ శాఖకు 3,143 కోట్లు, ఎస్సీ సంక్షేమానికి రూ.11,784 కోట్లు, ఎస్టీ సంక్షేమానికి రూ.7,937 కోట్లు, బీసీ సంక్షేమానికి 12,511 కోట్లు, మైనారిటీ సంక్షేమానికి రూ.3,769 కోట్ల చొప్పున కేటాయించారు.అదేవిధంగా పట్టణాభివృద్ధి, పురపాలక శాఖకు రూ.17,907 కోట్లు, న్యాయ శాఖకు రూ.2,367 కోట్లు, రవాణా శాఖకు రూ.12,759 కోట్లు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు రూ.33,688 కోట్లు, ఐటీ శాఖకు రూ.875 కోట్లు, పరిశ్రమల శాఖకు రూ.3,490 కోట్లు, చేనేతకు రూ.258 కోట్లు, గృహ నిర్మాణానికి రూ.7,430 కోట్లు, సాగునీటి ప్రాజెక్టులకు రూ.22,615 కోట్లు, రాజీవ్ యువ వికాసానికి రూ.6 వేల కోట్లు, శాంతిభద్రతలకు రూ.11,907 కోట్లు, గోదావరి పుష్కరాలకు రూ.500 కోట్ల చొప్పున కేటాయించినట్లు భట్టి తెలిపారు.

# రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించడమే లక్ష్యం

- రూ. 3.24 లక్షల కోట్లతో సంక్షేమం, అభివృద్ధి
- ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క

**హైదరాబాద్, మార్చి 20:** తెలంగాణ రాష్ట్ర ఆర్థిక ముఖ చిత్రాన్ని ఆవిష్కరిస్తూ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 3,24,234 కోట్ల భారీ బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. గత ప్రభుత్వాల ఆర్థిక విధ్వంసాన్ని సరిదిద్దుతూ, ఆర్థిక క్రమశిక్షణతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. తాము గత పాలకుల వలె కాకుండా, ప్రజల సేవకుల లాగా పని చేస్తున్నామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ పాలన సాగిస్తున్నట్లు తెలిపారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా, సమాజంలోని అట్టడుగు వర్గాల సంక్షేమానికి ఈ బడ్జెట్‌లో పెద్దపీట వేశామన్నారు. గతంలో జరిగిన ఆర్థిక తప్పిదాలను సరిదిద్దుతూ, రాష్ట్రాన్ని అప్పుల ఊబి నుంచి బయటపడేసేందుకు కఠినమైన ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తున్నామని సభకు వివరించారు. దేశంలోనే తెలంగాణను అన్ని రంగాల్లో నెంబర్ 1 స్థానంలో నిలబెట్టడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భట్టి స్పష్టం చేశారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు, రాజకీయ అడ్డంకులు ఎదురైనా వెనకడుగు వేయకుండా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని



హామీ ఇచ్చారు. ఈ బడ్జెట్ అటు సంక్షేమానికి, ఇటు అభివృద్ధికి సమ ప్రాధాన్య తనిస్తూ రూపొందించామని అన్నారు. ముఖ్యంగా వ్యవసాయం, విద్య, వైద్య రంగాలకు గతంలో కంటే మెరుగైన కేటాయింపులు చేసినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

## 2026-27 బడ్జెట్ స్వరూపం ...

- తెలంగాణ బడ్జెట్ రూ.3,24,234 కోట్లు
- రెవెన్యూ వ్యయం రూ.2,34,406 కోట్లు
- మూలధన వ్యయం రూ.47,267 కోట్లు
- తలసరి ఆదాయం రూ.4,18,931 కోట్లు
- వృద్ధి రేటు 10.2శాతం
- బడ్జెట్ గణాంకాలు, కేటాయింపులు :
- రైతు సంక్షేమం- రూ.23,179కోట్లు
- సివిల్ సప్లయ్-రూ.7,366 కోట్లు
- పశుసంవర్ధక శాఖ - రూ.1,529 కోట్లు
- విద్యుత్ - రూ.21,285 కోట్లు
- విద్యా శాఖ - రూ.26,674 కోట్లు
- వైద్యం - రూ.13,679కోట్లు
- కార్మికుల సంక్షేమం - రూ.999 కోట్లు
- మహిళా శిశు సంక్షేమం - రూ.3,143 కోట్లు
- ఎస్సీ సంక్షేమం - రూ.11,784 కోట్లు
- ఎస్టీ సంక్షేమం - రూ.7,937కోట్లు
- బీసీ సంక్షేమం - రూ.12,511 కోట్లు
- మైనారిటీ సంక్షేమం - రూ.3,769 కోట్లు
- రాజీవ్ యువ వికాసం - రూ.6వేల కోట్లు
- గృహ నిర్మాణం - రూ.7,430 కోట్లు
- ఐటీ రంగం - రూ.875 కోట్లు
- పరిశ్రమలు - రూ.3,490 కోట్లు
- చేనేత - రూ.258 కోట్లు
- పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి - రూ.33,688 కోట్లు
- సాగునీటి ప్రాజెక్టులు - రూ.22,615 కోట్లు
- రవాణా శాఖ - రూ.12,759 కోట్లు
- న్యాయ శాఖ - రూ.2,367 కోట్లు
- పట్టణాభివృద్ధి, పురపాలక శాఖ - రూ.17,907కోట్లు
- శాంతి భద్రతలు - రూ.11,907 కోట్లు
- గోదావరి పుష్కరాలు - రూ.500 కోట్లు
- పర్యాటక శాఖ - రూ.1,224 కోట్లు
- పంచాయతీరాజ్ రోడ్లకు 2, 062 కోట్లు
- రోడ్లు భవనాల శాఖకు 6416కోట్లు
- హ్యాం రోడ్లకు 3053కోట్లు
- రీజనల్ రింగ్ రోడ్డుకు 1525కోట్లు
- రాజీవ్ యువ వికాసానికి 5800 కోట్లు
- యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్కు 5000కోట్లు
- ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాకు 4000 కోట్లు
- పంట బీమా పథకానికి 1886 కోట్లు
- మూసి రివర్ ఫ్రంట్ కు 1500కోట్లు
- ఉస్మానియా యూనివర్సిటీకి 1000 కోట్లు
- ఎంప్లాయిస్ హెల్త్ స్కీంకు 1056కోట్లు
- ఎస్సీ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు 1500 కోట్లు

## జూన్ 2వ తేదీ నుంచి రూ.5 లక్షల జీవితబీమా..

**హైదరాబాద్, మార్చి 20:** తెలంగాణ ప్రజల కోసం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం తీసుకువస్తున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ఈ పథకం వల్ల రాష్ట్రంలోని కోటి 15 లక్షల కుటుంబాలకు రూ. 5 లక్షల బీమా వర్తిస్తుందన్నారు. ఈ పథకాన్ని జూన్ 2వ తేదీ నుంచి అమలు చేస్తామని ఆయన వివరించారు. 2026-27 వార్షిక బడ్జెట్‌ను శుక్రవారం అసెంబ్లీలో డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర వార్షిక బడ్జెట్ రూ.3,24,234 కోట్ల అంచనాలతో రూపొందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సభలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజల కోసం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేయనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని కోటి 15 లక్షల కుటుంబాలకు రూ. 5 లక్షల మేర ఈ బీమా వర్తిస్తుందని పేర్కొన్నారు.




## బడ్జెట్‌లో ఆరు గ్యారంటీలకు ప్రాధాన్యం

**హైదరాబాద్, మార్చి 20:** తెలంగాణ అసెంబ్లీలో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీల అమలుకు ప్రాధాన్యం ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం భారీ కేటాయింపులు చేసింది. ఆరు గ్యారంటీల అమలుకు మొత్తం రూ.50,713 కోట్లు కేటాయిస్తున్నట్లు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఇందులో రైతు భరోసా, చేయూత, ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి, గృహ జ్యోతి, సన్న వడ్లకు కేటాయింపులు చేసినట్లు మంత్రి వెల్లడించారు.

### కేటాయింపులు ఇవే..

- 6 గ్యారంటీలకు రూ.50,713 కోట్లు
- రైతు భరోసా - రూ.18,000 కోట్లు
- చేయూత - రూ.14,861 కోట్లు
- ఇందిరమ్మ ఇళ్లు - రూ.5,500 కోట్లు
- మహాలక్ష్మి పథకం - రూ.4,305 కోట్లు
- సన్న వడ్ల బోనస్ - రూ.3,500 కోట్లు
- గృహ జ్యోతి (200 యూనిట్లు ఉచిత విద్యుత్) - రూ.2,080 కోట్లు
- రాజీవ్ ఆరోగ్య శ్రీ - రూ.1,143 కోట్లు
- మహాలక్ష్మి పథకం కింద ఎల్పీజీ సబ్సిడీ - రూ.723 కోట్లు
- ఇందిరమ్మ ఆత్మీయ భరోసా - రూ.600 కోట్లు
- పవర్ సబ్సిడీ - రూ.14,000 కోట్లు
- బియ్యం సబ్సిడీ - రూ.3,000 కోట్లు
- కల్యాణ లక్ష్మి / షాది ముబారక్ - రూ.3,683
- విద్యార్థుల డైట్ ఛార్జీలు - రూ.2,170 కోట్లు
- స్కాలర్‌షిప్‌లు - రూ.4,343 కోట్లు
- తప్పనిసరి కార్యాలయ ఖర్చులు - రూ.2,323 కోట్లు



## 'ప్రజా క్షేమం - సామాజిక న్యాయం'

సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం 2026-27 తెలంగాణ బడ్జెట్‌లో 'ప్రజా క్షేమం - సామాజిక న్యాయం' అనే నినాదంతో ముందుకు సాగింది. సంక్షేమం, మౌలిక సదుపాయాలకు సమ ప్రాధాన్యతనిస్తూ, వ్యవసాయం, విద్య, మౌలిక సదుపాయాలు తదితర రంగాలకు భారీగా నిధులు కేటాయించారు.

# అద్దాల మేడలో పేదవారికి అందని వైద్యం

**ఏంసీహెచ్ ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణ అస్తవ్యస్తం**

**ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కొరత**

**శిక్షణ సిబ్బందితో కొనసాగుతున్న ఆసుపత్రి... లక్షల్లో జీతాలు తీసుకుంటూ శ్రమ దోపిడికి గురవుతున్న సిబ్బంది**

**సమయపాలన పాటించని వైద్యులు స్టాప్ నర్సులు సిబ్బంది**

**ప్రభుత్వ జీతం తీసుకుంటూ ప్రైవేట్ హాస్పిటల్ లో విధుల నిర్వహణ**

**ప్రైవేట్ ఆసుపత్రి వైపు రోగుల మళ్లింపు, సహకరిస్తున్న ప్రభుత్వ సిబ్బంది**



**వాస్తవం : కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

పేరు గొప్ప ఊరు దిబ్బ అనే మాటకి మారు పేరు ఈ బాన్సువాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి,మాత శిశు ఆసుపత్రి తీరు.ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే వైద్యులు, సిబ్బంది సమయానికి అందుబాటులో లేకపోవడంతో చికిత్సలు ఆలస్యం అవుతున్నాయి. దీంతో గత్యంతరం లేక రోగులు ప్రైవేట్ ఆసుపత్రుల బాట పడుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన సమయాన్ని వైద్యులు కల్పించకపోవడంతో ఉన్నత అధికారుల పర్యవేక్షణ కరువు కావడంతో పెద్ద ఆసుపత్రి ఉన్న పేద మధ్యతరగతి ప్రజలకు సరైన వైద్యం అందడం లేదు.దీనికి తోడు రెగ్యులర్ వైద్యులు సిబ్బంది నామమాత్రంగా విధులు నిర్వహిస్తూ శిక్షణలో ఉన్న సిబ్బంది తో అధిక పనులు చేయిస్తుండడంతో రోగులకు నానా అవస్థలు తప్పడం లేదు. ఒక్కొక్క సమయంలో అటెండర్లు సైతం వైద్యులు చేసే పనులను చేయడంతో వైద్యం వికటించి ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.ఎమర్జెన్సీ వార్డులో వైద్యం చేయాల్సిన వైద్యులు అందుబాటులో లేకపోవడంతో అటెండర్లు సైతం ప్రథమ చికిత్స చేయడం గమనార్హం.ఒకప్పుడు బాన్సువాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి చుట్టుపక్కల ప్రాంతాల్లో రాష్ట్రంలో గొప్ప పేరును సంపాదించింది.ఇటీవల కాలంలో నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో చిన్నచిన్న సమస్యలు ఉన్న నిజామాబాద్ జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేయడంతో ప్రభుత్వ ఆసుపత్రి ఉన్న ఫలితం శూన్యం అని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**డెలివరీకి వచ్చిన బాలింతకు తప్పని కష్టాలు...**

ప్రభుత్వ ఆసుపత్రి పై ఎంతో నమ్మకంతో డెలివరీకి వచ్చిన మహిళలకు డెలివరీ సమయంలో కష్టాలు తప్పడం లేదు.మొదటి కాన్పు అయితే ఏదో ఒక కారణం అనగా నీ బిడ్డ ఉమ్ము నీరు మింగిందని దారి సరిగా లేదని పిల్లోడు మెడకు పేగు చుట్టుకున్నాడని మాయ మాటలు చెబుతూ భయభ్రాంతులకు గురిచేసి నిజామాబాద్ పెద్ద ఆసుపత్రికి రెఫర్ చేయడంతో పేద మధ్య తరగతి ప్రజలకు పని భారంతో పాటు వ్యయ ప్రయాసలకు గురవుతున్నారని తెలుస్తోంది. డెలివరీకి వచ్చిన మహిళలు బంధువులతో సిబ్బంది స్టాఫ్ నర్సులు పరుష పదజాలంతో దూషిస్తూ వారిని ఏదో విధంగా భయపెడుతూ రెఫర్ చేసి పెద్ద ఆసుపత్రికి పంపించి చేతులు దులుపుకుంటున్నారు.గర్భిణీ మహిళల్లో అనవసర భయాందోళన కలిగిస్తూ కుటుంబ సభ్యులపై ఆర్థిక భారాన్ని మోపుతున్నారు. దీంతో కొంతమంది ప్రభుత్వ ఆసుపత్రికి వెళితే సేవలు అందడం లేదని నేరుగా ప్రైవేట్ ఆస్పత్రికి ఆశ్రయిస్తున్నారు.సాధారణ డెలివరీ సాధ్యమైతే కూడా మనకెందుకులే పని అంటూ అవసరం ఉన్నా లేకపోయినా అత్యవసరమై భయపెడుతూ వారికి నచ్చజెప్పి ప్రభుత్వ ఆసుపత్రి నుంచి పంపిస్తున్నారని అవసరమైతే అంబులెన్స్ లను సైతం మాట్లాడి నిజామాబాదు,కామారెడ్డికి ఆసుపత్రిలకు పంపిస్తున్నారని పలువురు ఆవేదన ఆరోపిస్తున్నారు.

**ప్రభుత్వ జీతం తీసుకుంటూ ప్రైవేట్ ఆస్పత్రిలో విధుల నిర్వహణ**

ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యాధునిక సదుపాయాలు కావలసిన అన్ని సౌకర్యాలు ఉన్న ప్రైవేటు ఆసుపత్రులకు రోగులకు పంపించి కమిషన్లు దండుకుంటున్నారు. ఇదిలా ఉండగా కొందరు వైద్యులు బాన్సువాడ ఏరియా ఆసుపత్రిలో డ్యూటీ చేస్తూ ప్రత్యేకంగా పట్టణంలో ప్రైవేటు వైద్యశాలలు నడిపిస్తూ తమతమ హాస్పిటల్ లకు రెఫర్ చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.ఇంత పెద్ద 100 పడకల ఆసుపత్రి ఉన్న ఎలాంటి ప్రయోజనం లేదని పేద మధ్యతరగతి ప్రజలకు వైద్యం అందడం లేదని తెలుస్తోంది. సంబంధిత ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా ఇక్కడ విధులు నిర్వహించేవారు ఆడిందే ఆట పాడిందే పాటగా ఏదో మొక్కుబడిగా నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నారు.వైద్యులు స్టాఫ్ నర్సులు సిబ్బంది సమయపాలన పాటించకపోవడంతో సమయానికి అందుబాటులో లేకపోవడంతో రోగులు ఇబ్బందులకు గురవుతున్నారు.సాధారణ కేసులకే నిజామాబాద్,కామారెడ్డి పట్టణాలకు పంపించడంతో బాన్సువాడ ఏరియా ఆసుపత్రి ఉండి ఏం లాభం అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

**ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కొరత...**

ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కొరత వేధిస్తోంది.గతంలో అవార్డులు అందుకున్న ప్రభుత్వ ఆసుపత్రి ప్రస్తుతం అస్తవ్యస్తంగా మారింది.వైద్యులు ప్రిస్క్రిప్షన్ పై రాసిచ్చే మందులు ప్రభుత్వ ఆసుపత్రిలో దొరకడం లేదంటూ దీంతో అత్యవసరమై బయట మెడికల్ షాపులలో కొనుగోలు చేయడంతో పేద ప్రజలపై ఆర్థిక భారం పడుతుంది.ఉచితంగా వైద్యం మందులు అందజేస్తామని పేరుకే చెబుతూ కనీస వైద్యం అందడం లేదని సరిపడా మందుల నిల్వ కూడా లేదని మందుల కొరత ఉండడంతో ప్రభుత్వ దావఖాన ఉన్న ప్రయోజనం లేదని తెలుస్తోంది.

**పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులు...**

ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు సిబ్బంది సమయపాలన పాటించకపోవడంతో పట్టణంలో పుట్టగొడుగుల ప్రైవేట్ ఆస్పత్రులు వెలుస్తున్నాయి.ఇక్కడ మరో విశేషం ఏంటంటే ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహించే వారికి బయట ప్రైవేట్ ఆస్పత్రులు సైతం ఉండడం గమనార్హం.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహించే వారికి ప్రైవేట్ క్లినిక్ లు ఆసుపత్రులు ఉండరాదని జీవో ఉన్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీధికో ప్రైవేట్ ఆస్పత్రి ఉండడంతో వీటికి సరైన అనుమతులు తగిన సౌకర్యాలు ఉన్నాయా లేదా అనీ పూర్తి వివరాలు తెలుసుకునే అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ప్రైవేట్ ఆస్పత్రులపై కఠిన నియంత్రణ, లైసెన్సులు సదుపాయాల తనిఖీ ఖర్చుల నియంత్రణ నోటీస్ బోర్డులో ఫీజుల వివరాలు తెలుపకపోవడం నియమ నిబంధనలు పాటించకపోవడం పట్ల సర్వత్ర విమర్శలు ఎదురవుతున్నాయి.ప్రైవేట్ ఆస్పత్రిలో సైతం పైపై చికిత్సలే తప్ప కనీసం రిజిస్ట్రేషన్ లేని వైద్యులు సైతం వైద్యం అందించడం.అవసరమైతే వీడియో కాల్ చేస్తూ రోగులకు ట్రీట్మెంట్ చేయడం రోగుల ప్రాణులతో చెలగాటం ఆడటం పరిపాటిగా మారింది.గతంలో బాన్సువాడ పట్టణంలో జరిగిన సంఘటనలు దీనికి నిదర్శనం.

## విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు

**ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ వివరణ**

**విజయ భాస్కర్ , బాన్సువాడ ఏరియా ఆసుపత్రి సూపరింటిండెంట్**

ఈ విషయమై బాన్సువాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ విజయ భాస్కర్‌ను వివరణ కోరగా విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు.సమయపాలన పాటించని వైద్యులు సిబ్బందిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు ఆసుపత్రి వచ్చే వారికి వైద్యం అందించేందుకు చూస్తామని తెలిపారు.ఆస్పత్రిలో పని చేసే సిబ్బంది రోగుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తే నా దృష్టికి తీసుకువస్తే వారిపట్ల తక్షణమే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## తడిచెత్త, పొడి చెత్తలను వేరు చేయాలి

**పంచాయతీ అధికారి శ్రీపతి బాపు రావు**



**వాస్తవం : జైపూర్:**

జైపూర్ మండలం రామారావు పేట గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించి తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని, గ్రామంలో ప్లాస్టిక్ కవర్లు ఇతర వ్యర్థాలు లేకుండా చూసుకోవాలని పంచాయితీ కార్యదర్శి కి సూచించడం జరిగింది. సెగ్రిగేషన్ షెడ్ లో కంపోస్టు ఎరువు తయారు చేయాలని, స్మశాన వాటిక పరిశుభ్రంగా ఉంచాలని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కు మార్కవట్ ఇవ్వాలని, నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం గ్రామ పంచాయతీ రికార్డులు పరిశీలించారు. ఇంటి పన్ను మరియు లైసెన్స్ ఫీజు సోమవారం వరకు 100% పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశిచారు ఈ కార్యక్రమములో మండల పంచాయితీ అధికారి శ్రీపతి బాపు రావు ,పంచాయితి కార్యదర్శి డి.రజిత, సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు రూ.20 లక్షల బీమా కల్పించాలి

**టీయూడబ్ల్యూజే తాలూకా ఉపాధ్యక్షుడు డాకూరి రాజేష్**



**వాస్తవం : అందోల్**

జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రూ.20 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించాలని అందోల్ తాలూకా వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ టీయూడబ్ల్యూజే (ఐజేయూ) తాలూకా ఉపాధ్యక్షులు డాకూరి రాజేష్, కోశాధికారి గొర్లకాడి కుమార్ లు అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేసే జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూడడం సరి కాదన్నారు. ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం పేరుతో పేద కుటుంబాలకు అందిస్తున్న రూ. 5 లక్షలు ఆర్థిక భరోసా పథకం మాదిరిగానే, జిల్లా, మండల కేంద్రంలో పని చేస్తున్న ప్రతి జర్నలిస్టుకు రూ.20 లక్షల జీవిత బీమా వర్తింపజేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగ భద్రత, జీత భత్యాలు లేకుండా ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం అండగా నిలవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. జర్నలిస్టులకు జీవిత బీమా సౌకర్యం కల్పిస్తే జర్నలిస్ట్ కుటుంబాలకు భరోసా కలుగుతుందని, తక్షణమే జీవిత బీమా పథకాన్ని జర్నలిస్టులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల పట్ల సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు సానుకూలంగా స్పందించి జీవిత బీమా పథకం వర్తింప చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.






# పది పరీక్షలు లేనట్లే?

## ❍ ప్రస్తుతం దేశమంతా +2 విధానం అమల్లో ఉంది
## ❍ పది పరీక్షలపై రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం

- ఈ-కార్ రేస్, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో చట్టప్రకారమే ముందుకెళ్తాం
- తొందరపడితే టెక్నికల్ రీజన్స్‌తో కోర్టు తిరస్కరించే ప్రమాదం
- కేసీఆర్ బయటకు రాకుండా గృహ నిర్బంధం చేశారు
- తెలంగాణ జాతిపిత ఎవరో ప్రజలు డిసైడ్ చేయాలి
- కేసీఆర్ హయాంలో అప్పులు, తప్పులు కప్పిపుచ్చి పాలన
- తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు రూ.3.47లక్షల కోట్ల అప్పులు చేశాం
- కేసీఆర్ చేసిన అప్పులను తీర్చేందుకే అప్పులు చేయాల్సి వచ్చింది
- మంత్రి అజారుద్దీన్, కోదండరాం ఎమ్మెల్సీ కోసం సుప్రీంకోర్టు సూచన మేరకు తెలంగాణ గవర్నర్‌ను సంప్రదిస్తాం
- ఎంపీటీసీ, జడ్పీటీసీలను తొలగించాలంటే రాజ్యాంగ సవరణ చేయాలి
- ఇప్పుడున్న జిల్లాలు మండలాల్లో ప్రస్తుతం ఎలాంటి మార్పులూ ఉండవు
- విద్యాశాఖ కమిషన్ రిపోర్టును కేకే కమిటీకి రిఫర్ చేశాం
- జీవన్ రెడ్డి అంశాన్ని టీపీసీసీ చీఫ్ చూసుకుంటారు

పదో తరగతి పరీక్షలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. 'ఇకపై పదో తరగతి పరీక్షలు లేనట్లే'నని చెప్పారు. ప్రస్తుతం.. దేశమంతా ం2 విధానం అమల్లో ఉందని ప్రస్తావించారు.

కేసీఆర్ బయటకు రాకుండా గృహ నిర్బంధం చేశారని ఆరోపించారు. తెలంగాణ జాతిపిత ఎవరో ప్రజలు డిసైడ్ చేయాలన్నారు .కేసీఆర్ హయాంలో అప్పులు, తప్పులు కప్పిపుచ్చి పాలన చేశారని ఎద్దేవా చేశారు. ఆ తప్పులు తాము చేయలేమన్నారు. తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు రూ.3.47లక్షల కోట్ల అప్పులు చేశామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో చేసిన అప్పుల ను తీర్చేందుకే తామీ అప్పులు చేయాల్సి వచ్చిందని ప్రస్తావించారు.



హైదరాబాద్, మార్చి 20 :

పదో తరగతి పరీ క్షలపై తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. 'ఇకపై పదో తరగతి పరీక్షలు లేనట్లే'నని చెప్పారు. ప్రస్తు తం.. దేశమంతా +2 విధానం అమల్లో ఉందని ప్రస్తావించారు. తమది వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ బడ్జెట్ అని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ మీడియా పా యింట్‌లో సీఎం రేవం త్‌రెడ్డి శుక్రవారం చిట్‌చాట్ చేశారు. ఫార్ములా ఈ-కార్ రేస్, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో చట్టప్రకారమే ముం దుకెళ్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తాము తొంద రపడితే టెక్నికల్ రీజన్స్‌తో కోర్టు తిరస్కరించే ప్రమాదముందని చెప్పుకొచ్చారు. మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఫోన్ ట్యాపింగ్ కేసులో న్యాయ స్థానంలో ఊరట లభించ లేదన్నారు. చక్రధర్ గౌడ్.. హరీశ్‌రావుపై పెట్టిన ఫోన్ ట్యాపింగ్, వేధింపుల కేసులో ఆయనకు రిలీఫ్ లభించిందని ప్రస్తావించారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో తనను విచారణకు రమ్మని నోటీసులిస్తే హాజరవుతానని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో విచారణ పూర్తి కాకుండా చర్యలు తీసుకోలేమని అన్నారు. కేసీఆర్ బయటకు రాకుండా గృహ నిర్బంధం చేశారని ఆరోపించారు. తెలంగాణ జాతిపిత ఎవరో ప్రజలు డిసైడ్ చేయాలన్నారు.ఏ గ్యారంటీ ఎప్పుడు అమలు చేయాలో తమ దగ్గర ప్రణాళిక ఉందని సీఎం రేవంత్ క్లారిటీ ఇచ్చారు. కేసీఆర్ హయాంలో అప్పులు, తప్పులు కప్పిపుచ్చి పాలన చేశారని ఎద్దేవా చేశారు. ఆ తప్పులు తాము చేయలే మన్నారు. తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు రూ. 3. 47లక్షల కోట్ల అప్పులు చేశామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో చేసిన అప్పులను తీర్చేందుకే తామీ అప్పులు చేయా ల్సి వచ్చిందని ప్రస్తావించారు. ఈ 26 నెలల్లో రూ. 3. 3 లక్షల కోట్లు కేసీఆర్ హయాంలో చేసిన అప్పుల్నే తమ ప్రభుత్వం తీర్చిం దని చెప్పుకొచ్చారు. ఒక్క ఎకరాకు నీరు ఇవ్వకపోయినా రూ. 44 వేల కోట్ల కాళేశ్వరంపై అప్పు తీర్చా మన్నారు. హిల్టు టీడీఆర్ భూ బదలా యింపులపై మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు ఏ విచారణ కోరినా చేపట్టేందుకు సిద్ధమని స్పష్టం చేశారు సీఎం. ఇండస్ట్రీకు చెందిన మొత్తం భూములు అమ్మినా లక్ష కోట్ల రూపాయలు రావని ముఖ్యమంత్రి తెలిపారు. హిల్టులో ఐదు లక్షల కోట్ల రూపాయల అవినీతి ఎలా జరిగిందని ప్రశ్నించారు. మంత్రి అజా రుద్దీన్, కోదండరాం ఎమ్మెల్సీ కోసం సుప్రీం కోర్టు సూచన మేరకు తెలంగాణ గవర్నర్‌ను సంప్రదిస్తామని తెలిపారు. ఎంపీటీసీ, జడ్పీ టీసీలను తొలగించాలంటే రాజ్యాంగ సవరణ చేయాలని అన్నారు. ఇప్పుడున్న జిల్లాలు మండలాల్లో ప్రస్తుతం ఎలాంటి మార్పులూ ఉండవని ఆయన స్పష్టం చేశారు. విద్యాశాఖ కమిషన్ ఇచ్చిన రిపోర్టును కేకే కమిటీకి రిఫర్ చేశామని పేర్కొన్నారు. భూముల అమ్మకానికి కాంగ్రెస్ ఎప్పుడూ వ్యతిరేకం కాదని సీఎం స్పష్టం చేశారు. భూములు అమ్మితే వచ్చిన డబ్బులను సొంతానికి వాడుకోవడానికి తాము వ్యతిరేకమన్నారు. మూసీ విషయంలో ఆగేది లేదన్నారు. నష్టపోయిన వారిని ఎలా ఆదు కోవాలో ప్రజల నుంచి అభిప్రాయా లను తీసుకుంటామని తెలిపారు. ఢిల్లీకి ఎన్నిసార్లు వెళ్లానో లెక్కపెట్టిన వాళ్లు తాను ఎన్ని నిధులు తెచ్చానో కూడా లెక్కపెట్టాలని హితవు పలికారు. గాంధీ మనుమడు కూడా ఒక పౌరుడేనని.. ప్రస్తుతం ఆయనా బీఆర్ఎస్ ట్రాప్‌లో పడ్డారని అన్నారు. డ్రగ్స్ అంశంలో ఇంత జరుగుతుంటే.. బీజేపీ నేతలు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలను తిడితే బీజేపీ ఎందుకు మాట్లాడు తోందని నిలదీశారు. ఎమ్మెల్యేల అభిప్రాయం మేరకే ముఖ్యమంత్రిని ఎన్నుకుంటారని అన్నారు. తనను సీఎంగా అంగీకరిస్తున్న మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. జీవన్ రెడ్డి అంశాన్ని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చూసుకుంటారన్నారు.

# రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తున్న ప్రభుత్వం

### కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వాస్తవం,నర్సంపేట,మార్చి 20:** రైతులు పండించిన మొక్కజొన్నకు సరైన ధర లభించేలా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను విక్రయించుకునేలా అన్ని సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. వరంగల్ జిల్లాలోని నర్సంపేట మార్కెట్ యార్డ్‌లో తెలంగాణ మార్క్‌ఫెడ్, నర్సంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించడంతో పాటు తేమ శాతం, నాణ్యత ప్రమాణాలను




ఖచ్చితంగా పాటించాలని సూచించారు. మొక్కజొన్నలో తేమ శాతం (మాయిశ్చర్) 14 శాతానికి మించకుండా ఉండాలని తెలిపారు.క్వింటాల్‌కు రూ. 2400 ధర ప్రభుత్వం నిర్ణయిం చిందని కలెక్టర్ పేర్కొన్నారు.రైతులు మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని సూచించారు. రైతులకు సమయానికి చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకో వాలని పేర్కొన్నారు.మార్కెట్ యార్డ్‌లో తాగునీరు, విశ్రాంతి సదుపాయాలు, షెడ్లు వంటి మౌలిక వసతులు కల్పించి రైతులకు అనుకూల వాతావరణం ఏర్పా టు చేయాలని తెలిపారు.కార్యక్రమంలో నర్స ంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలా యి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధి కారి అనురాధ, జిల్లా మార్కెటింగ్ అధి. కారి సురేఖ, డిసిఓ నీరజ, డిఎం మార్క్ ఫెడ్ రంజిత్ రెడ్డి, ఆర్డీఓ ఉమారాణి, తహసీల్దార్ రవిచంద్ర రెడ్డి పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

### ఎంజీఎం సూపరిండెండెంట్ డాక్టర్ హరీష్ చంద్రా రెడ్డి



**వాస్తవం, ఎంజీఎం, మార్చి 20:** ఉత్తర తెలంగాణలో గుండెకాయ లాంటి ఎంజీఎం ఆసుపత్రికి వచ్చే పేద రోగులకు వైద్య చికిత్సలు అందించడంలో ఎంజీఎం ఉద్యోగులందరూ శక్తి వంచన లేకుండా మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేయాలని ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ హరీష్ చంద్రారెడ్డి కోరారు.శుక్రవారం ఎంజీఎం హాస్పిటల్ లో వరంగల్ టీఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షులు గజ్జెల రాంకిషన్, రవికుమార్‌లు పదోన్నతి పొందిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఎంజీఎంలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేసిన టీఎన్జీవోస్ యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ అని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# కేజీబీవీ విద్యాలయాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి

### కలెక్టర్ దీపక్ కుమార్

**వాస్తవం,బెల్లంపల్లి, మార్చి 20:** మంచిర్యాల జిల్లా నెన్నల్ మండల కేంద్రంలో చేపడుతున్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పట్టికలు, తరగతి గదులు, పాఠశాల పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ వారి అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. పాఠశాలలో ఉన్న సౌకర్యాలను తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించడంతో పాటు శుద్ధమైన త్రాగునీటిని, నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. గ్రామంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. మండల కేంద్రంలోని చిత్తాపూర్ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను పరిశీలించా



రు. విద్యార్థినీల ఆరోగ్యం పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ చూపాలని ఆదేశించారు. విద్యార్థులు ఏకాగ్రతతో చదివి ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.

# నల్లాలకు బిరుడాలు బిగించండి

### మునిసిపల్ కమిషనర్ మనోహర్



**వాస్తవం, మంథని:** మంథని మున్సిపాలిటి పరిధిలోని ప్రజలు ఇంటి నల్లాలకు బిరడాలు (అన్, ఆఫ్), నల్లా మిషన్ భగీరథ నల్లాలకు బిరడాలు (అన్, ఆఫ్) పెట్టుకుని తగు జాగ్రత్తలు పాటించాలని మంథని మునిసిపల్ కమిషనర్ మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు.మీ ఇంటి నల్లాల సంపులు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఈ జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడంతో పేరుక పోయిన నాచు,మట్టి, మురికి వల్ల నల్లాల ద్వారా మురికి నీరు,నీరు వాసన వచ్చే ప్రమాదములు ఉన్నవని సూచించారు. అలాగే త్రాగు నీరు వృధాగా పోతున్నాయని తమ దృష్టికి వచ్చిందని వేసవి కాలము దృష్టిలో ఉంచుకొని త్రాగు నీటిని పొదుపుగా వాడుకొని తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు. లేని యెడల మున్సిపల్ చట్ట ప్రకారం జరిమాన విధించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.